ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 08, జూన్ 2023 16 పేజీలు



# చెరువుల పండుగను విజయవంతం చేయాలి

**కలెక్టర్ విపి గౌతమ్**

ఖమ్మం, ప్రభాతవార్త

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చేపట్టే చెరువుల పండుగను అధికారులు సమిష్టి కృషితో



2లో...

# బీసీ కుల, చేతి వృత్తులకు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తుల ఆహ్వానం



- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

8లో...



# నిబంధనలు గాలికి..!

## చెరువులను మింగేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే

**16 చెరువుల్లో 6 లక్షల క్యూ.మీ మట్టికి ఐబీ శాఖ**

**సత్తుపల్లి, ప్రభాతవార్త :** ఖమ్మం టూ దేవరపల్లి వరకు నేషనల్ హైవేస్ అథారిటీస్ ఆఫ్ ఇండి యా (ఎన్ హెచ్ ఏ ఐ ) నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పనులు అత్యంత వేగవంతంగా జరుతున్నాయి. అంతే వేగంగా ఈ రోడ్డు నిర్మాణాలకు చెరువుల్లోని మట్టిని నిబంధనలకు విరుద్దంగా ఇస్టానుసారంగా తోడేస్తు న్నారని రైతుల నుండి ఆరోపణలు వస్తున్నాయి.

పచ్చటి పొలాల మధ్య దాదాపు 163 కి. మీటర్ల దూరం నిర్మిస్తున్న ఈ గ్రీన్ ఫీల్డ్ రోడ్డు పది కాలాలపాటు ఉండాలని అందరి కోరిక. అలాగే రైతులు చెరువులను నమ్ముకొని పంటలు సాగుచేస్తున్న వారికి ఇబ్బంది లేకుండా

వివరాలు 2లో..






# ఆదాయం ఫుల్ సౌకర్యాలు నిల్

-పర్ణశాల పుణ్యక్షేత్రంలో సౌకర్యాలు లేక భక్తుల ఇక్కట్లు

-కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో దేవాదాయశాఖ విఫలం

-నిలువ నీడ లేక అల్లాడుతున్న యాత్రికులు

2లో...



## నిబంధనలు గాలికి!

**(మొదటి పేజీ తరువాయి..)**

మట్టి తీసుకెళ్లాలని ఇరిగేషన్ శాఖ అధికారులు (ఎన్ హెచ్ ఏ ఐ వారికి, గుత్తేదారుకు అనుమతి ఇచ్చి ఉన్నారు. ఈగ్రీన్ ఫీల్డ్ రోడ్డు 5 ప్యాకేజీలతో కొనసాగుతుండగా, రెండు కంపెనీలు దక్కించుకున్నాయి. ఒకటి రెండు, మూడు ప్యాకేజీలు హెచ్‌జి ఇన్‌ఫ్రాస్ట్రచర్ కంపెనీ జయపూర్ వారు దక్కించుకున్నారు. 2వ ప్యాకేజీ సోమవారం నుండి ప్రారంభమై కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల మీదుగా చింతలపూడి మండలం రేచర్ల 3వ ప్యాకేజీ వరకు దాదాపు 56. కిలోమీటర్ల పైగా రెండు వైపులా నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి గ్రావెల్ మట్టి తోలకాలు జరుపుతున్నారు. పైన తెలిపిన మండలాల్లోని పలు గ్రామాల పొలాల మధ్య నుండి నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణాలకు గ్రావెల్ మట్టిని ఖమ్మం నీటి పారుదల శాఖ (ఐబి) చీఫ్ ఇంజనీర్ వారు 16 చెరువులకు దాదాపు 6 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని గుత్తేదారుకు అనుమతి ఇచ్చి ఉన్నారు. ఇట్టి మట్టిని అనుమతులిచ్చిన ప్రతి చెరువులో 2 అడుగుల లోతు వరకు తవ్వుకొని మట్టిని తీసుకెళ్లాలని ఐబి అధికారులు పేర్కొంటున్నారు. నీటి పారుదలశాఖ అధికారుల అనుమతులు ఉన్నాయి కానీ, గుత్తేదారులు ప్రతి చెరువును 2 అడుగుల బదులు 2మీటర్ల లోతు తవ్వి మట్టిని తోడేస్తున్నాని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. యంత్రాల సహాయంతో మట్టిని ఇష్టానుసారంగా తవ్వుతుంటే సంబంధితశాఖ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని, భవిష్యత్‌లో ఈ గోతులలో నీరు చేరి అటుగా వెళ్లిన మనుషులు కానీ, పశువులు కానీ మృత్యువాత పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వేంసూరు, భీమవరం తదితర చెరవుల్లో జేసీబీలతో పెద్ద ఎత్తున గోతులు పెట్టి మట్టి తోలుకెళ్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఐబి అనుమతులు ఇచ్చిన చెరువులు :**

ఖమ్మం నీటి పారుదలశాఖ (ఐబి) చీఫ్ ఇంజనీర్ వారు ఈ దిగువ తెలిపిన 16 చెరువులలో 6 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తీసుకెళ్లాలని అనుమతులిచ్చారు. సత్తుపల్లి మండలంలో 4 చెరువులలో రేజర్ల, మంచినీళ్ల కుంట , తుమ్మల చెరువు (ఎస్ఎస్‌పాలెం), పెద్ద చెరువు (తుంబూరు) లలో 1 లక్షా 61 వేల 872 క్యూబిక్ మీటర్ల మట్టిని, పెనుబల్లి మండలం లంకాసాగర్ పెద్ద చెరువు నుంచి 1 లక్షా 5 వేల 360 క్యూబిక్ మీటర్ల మట్టిని, కల్లూరు మండలంలో కప్పల బంధం, పంగిడి చెరువులలో 45 వేల క్యూబిక్ మీటర్ల మట్టి చొప్పున, వేంసూరు మండలంలో 15 చెరువుల నుండి 5 లక్షల 69 వేల 4 క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించేందుకు ఈ చెరువుల నుండి అనుమతులు ఇచ్చారు. అవి భీమవరం పెద్ద చెరువు, ఎదుళ్ల చెరువు, కొప్పులవారి కుంట, గూడూరు చెరువు, పెద్ద చెరువు (చవడవరం), శేభాద్రి చెరువు ( కల్లూరుగూడెం), రాధమ్మవారి కుంట, పచ్చగన్నేరు కుంట (వేంసూరు), రాళ్ల చెరువు (వేంసూరు), పొనుగుపాటి చెరువు, పసుమర్తి కుంట, లింగపాలెం చెరువు, పాపన్న కుంట చెరువులలో గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పనులకు మట్టిని అనుమతిలిచ్చారు. చెరువులలో మట్టి కోసం ఇష్టానుసారంగా గోతులు తవ్వి తీస్తున్నారని, ఈ గోతులలో నీరు చేరి పశువులకు, రైతులకు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఇప్పటికైనా సంబంధితశాఖ అధికారులు మట్టి తీయించాలని తెలుగుదేశం పార్టీ అనుబంధ తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కర్‌రావు ఉన్నతాధికారులను కోరుతున్నారు. సీఇ వివరణ : చెరువుల్లో మట్టి కోసం లోతుగా తవ్వకాలు జరుపుతున్నారని ఖమ్మం నీటి పారుదల చీఫ్ ఇంజనీర్ గుగులోతు శంకర్ నాయక్ దృష్టికి బుధవారం ప్రభాతవార్త తీసుకెళ్లగా , చెరువుల స్థితి గతులను బట్టి మట్టి తవ్వాలని, నిబంధనలను అతిక్రమిస్తే అనుమతు రద్దు చేస్తామని అన్నారు. లోతుగా తవ్విన చెరువుల్లో మట్టి పోసి చదును చేయాలని, తాము ఇచ్చిన 16 నిబంధనల ప్రకారం మట్టి తవ్వాలని, అతిక్రమిస్తే అనుమతులు రద్దు చేస్తామని సీఇ శంకర్ నాయక్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో తాము హడావిడిగా ఉన్నామని, తరువాత వచ్చి పరిశీలిస్తామని ఈ సందర్భంగా అన్నారు.

# పర్ణశాలలో ఆదాయం 'ఫుల్' సౌకర్యాలు 'నిల్'..

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన రెండవ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారాఆమచంద్రస్వామి వారి దేవాలయానికి అనుసంధానంగా ఉన్న దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో పర్ణశాలకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో దేవాదాయ శాఖ అధికారులు విఫలమయ్యారు. ప్రతి ఏటా పర్ణశాల దేవాలయానికి వివిధ వేలంపాటలు, హుండీ లెక్కింపు ద్వారా కోట్లాది రూపాయలు ఆదాయం వస్తున్నా పర్ణశాలకు వచ్చే భక్తులకు, యాత్రికులకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చారిత్రక రామాయణ ఘట్టంలోని శ్రీరామచంద్రుడు సీతాలక్ష్మణ సమేతంగా తండ్రికి ఇచ్చిన మాటకు కట్టుబడి చివరి మూడు సంవత్సరాలు పర్ణశాలలోని పంచవటి కుటీరాన్ని నిర్మించుకుని వనవాసం చేసిన ప్రాంతంగా పర్ణశాల ఎంతో ప్రసిద్ధి గాంచింది. పర్ణశాలలోని పురాణాలలో చెపుతున్న విధంగా ఎన్నో ఆనవాళ్ళు యాత్రికులకు కనిపిస్తుంటాయి. స్వామివారిని దర్శించుకునేందుకు, చారిత్రాత్మక ఆనవాళ్ళకు తిలకించేందుకు నిత్యం వేలాది మంది భక్తులు పర్ణశాల పుణ్యక్షేత్రానికి వచ్చి వెళ్తుంటారు. పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంతో పాటు పక్కనే పంచవటి కుటీరం, సీతవాగు వద్ద సీతమ్మవారి నారచీరల ప్రదేశం వామనగుంటలు, శ్రీరాముని రాతిసింహాసనం, సూర్పనక చెవి,ముక్కు కోసిన ప్రదేశం, సీతవాగు వద్ద పసుపు, కుంకుమ రాళ్ళు, పర్ణశాల ప్రక్కనే గౌతమీ నదీ తీరం యాత్రికులకు ఎంతో కనువిందు చేస్తుంటాయి. ఎంతో చారిత్రక విషయాలను జ్ఞాప్తికి తెచ్చుకునేలా చరిత్ర





ఆనవాళ్ళు కలిగిన పర్ణశాలలో భక్తులు సేదతీర్చేందుకు విశ్రాంతి తీర్చుకునేందుకు సరైన విశ్రాంతి గదులు, కాటేజీలు లేకపోవడంతో మండుటెండల్లోనే ఆయా ప్రదేశాలను తిలకిస్తూ అనేక ఇబ్బందులను పడుతున్నారు. సరైన త్రాగునీటి సౌకర్యం లేకపోవడం, అరకొర మరుగుదొడ్లు ఉండడంతో భక్తులు అనేక అవస్థలు పడుతున్నారు.

**-రోడ్లపైనే నిద్రిస్తున్న భక్తులు**

ఎంతో సుదూర ప్రాంతాల నుండి పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకోవడానికి వివిధ వాహనాల ద్వారా బస్సుల ద్వారా పర్ణశాలకు చేరుకుంటున్న భక్తులు సాయంత్రం సమయంలో 8 గంటలు దాటిన తరువాత దేవాలయానికి వచ్చిన భక్తులకు స్వామి వారి దర్శనం జరగకపోవడంతో పర్ణశాలలోనే ఉండి మరుసటి రోజు దర్శణం చేసుకుందామని అనుకుంటున్న భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విశ్రాంతి గదులు, కాటేజీలు లేకపోవడంతో రోడ్డు మీదే యాత్రికులు పిల్లా పాపలతో నిద్రిస్తు న్నారు. వారి యొక్క పరిస్థితిని చూసి జాలి పడడమే తప్పా దేవాలయ అధికారులకు ఎటువంటి జాలి కలగడం లేదు.

**-కోట్లాది రూపాయల ఆదాయం**

పర్ణశాల పుణ్యక్షేత్రంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ప్రతి ఏటా నిర్వహిస్తున్న వివిధ వేలంపాటల్లో, హుండీ ఆదాయం ద్వారా కోట్లాది రూపాయలు ఆదాయం వస్తున్నా యాత్రికులకు నామమాత్రపు సౌకర్యాలు కల్పిస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. వంచవటి కుటీరంలోని ఫోటోల వేలంపాటు, నారచీరల వద్ద గైడ్ వేలంపాట, దేవాలయంలోని షాపింగ్ కాంప్లెక్స్‌ల వేలంపాటలు, చెప్పులు నిలుపు స్థలం ద్వారా వేలంపాటలు, తదితర వేలంపాటల ద్వారా సంవత్సరానికి సుమారు కోటి రూపాయల ఆదాయం దేవాలయానికి వస్తుంది. అలాగే హుండీ ద్వారా లక్షలాది రూపాయలు దేవాలయానికి ఆదాయం వస్తుంది. ఎంతో ప్రసిద్ధి గాంచిన పర్ణశాల దేవాలయానికి వచ్చే యాత్రికులకు ఒక పూట పర్ణశాలలో గడపడానికి సరైన విశ్రాంతి గదులు, కాటేజీలు లేకపోవడంతో భక్తులు అసంతృప్తిగానే వెనుతిరుగుతున్నారు. ముఖ్యంగా వేసవికాలంలో వేసవివేడిమికి భక్తులు అల్లాడుతున్నారు. ఏది ఏమైనా వివిధ రాష్ట్రాల నుండి ఎంతో భక్తిభావంతో పర్ణశాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం పర్ణశాల దేవాలయాన్ని అభివృద్ధి చేసి పర్ణశాలలోని విశ్రాంతి గదులు, కాటేజీలు నిర్మించాలని భక్తులు కోరుకుంటున్నారు.

## చెరువుల పండుగను విజయవంతం చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

విజయవంతం చేయాలని కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. బుధవారం ఐడీఓసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి మండల ప్రత్యే అధికారులు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు, ఇరిగేషన్ డీఈలతో కలెక్టర్ కార్యక్రమ సన్నద్ధంపై సమీక్ష చేపట్టి, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల్లో చెరువుల పండుగ 363 చోట్ల నిర్వహించనున్నందున పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. పక్కాగా కార్యాచరణ చేసి అమలు చేయాలన్నారు. బుధవారం రాత్రికే అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యే లా చర్యలు చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల్లో, గ్రామ ప్రత్యేక అధికారులు, ఇరిగేషన్ అధికారులు ఆయా గ్రామాల్లో బస చేసి ర్పాట్లు పర్యవేక్షణ చేయాలన్నారు. కేటాయించిన పనుల్లో పూర్తిగా నిమగ్నమై, ఇచ్చిన సూచనలు అమలు చేస్తూ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ప్లెక్సీలు, కరపత్రాలు ఆయా గ్రామాలకు పంపిణీకి చర్యలు తీసుకోవాలని, లైటింగ్ ఏర్పాట్లు, జంగిల్ క్లియరెన్స్ చేయాలని తెలిపారు. విజిల్స్, టార్చ్ లైట్లు అందుబాటులో ఉంచాలని, సరిపడా వెలుతురు ఉండేలా లైటింగ్ చేపట్టి, ప్రత్యామ్నాయ జనరేటర్ సదుపాయం అందుబాటులో ఉంచాలన్నారు. చెరువు వద్ద పండగ వాతావరణం రావాలని తెలిపారు. టాం టాం ద్వారా విస్తృత ప్రచారం కల్పించి, పెద్ద సంఖ్యలో రైతులు, మత్స్యకారులు హాజరయ్యేలా చూడాలన్నారు. మత్స్యకారులు వలలు, పనిముట్లతో ఊరేగింపుగా చెరువు వద్దకు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి చెరువుపై నాడు నేడు, ఎంత ఆయకట్టు, ఎన్ని చేపలు, ఎంత ఆదాయం తదితర వివరాలతో ప్లెక్సీలు ప్రదర్శించాలని తెలిపారు. భద్రత దృష్ట్యా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఇరిగేషన్ సీఈ శంకర్ నాయక్, జెడ్పీ సీఈఓ అప్పారావు, సర్వే అండ్ ల్యాండ్ ఏడీ శ్రీనివాసులు, జిల్లా ఇరిగేషన్ అధికారి వెంకట్రావ్, జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయ స్వామి, జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కరణల ద్వారా మరిన్ని సేవలు

**మహబూబాబాద్, జూన్7, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం పాలనలో తీసుకొచ్చిన పరిపాలనలో సంస్కరణల ద్వారా ప్రజలకు మరిన్ని సేవలందించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం ఐడిఒసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా జూన్ 10న నిర్వహించే సుపరిపాలన, 11 సాహితి దినోత్సవం, 14న వైద్యఆరోగ్య దినోత్సవ కార్యక్రమాల నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిపాలనలో సంస్కరణలు ప్రవేశపెట్టి వాటి ఫలితాలు ప్రజలకు అందించాలనే గొప్ప ఉద్దేశ్యంతో ప్రజాప్రతినిధుల కోరిక మేరకు మున్సిపాలిటిలు, మండలాలు, గ్రామాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వాటి పనితీరు మెరుగు పరుస్తూ సకాలంలో ప్రజలకు అందజేసినందున తెలంగాణ సుపరిపాలన ఆవశ్యకతను తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 20న నిర్వహించే విద్యాదినోత్సవంలో జిల్లాలో చేపట్టిన 316 పాఠశాలల పనులు తెలియజేస్తూ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు తెలియజేయాలన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్‌లు అభిలాషఅభినవ్, డేవిడ్, జెడ్పిసిఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా విద్యాధికారి రామారావు, వైద్యశాఖ అధికారి హరీష్‌రాజ్, దశాబ్ధిఉత్సవాల నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్‌ర్యాంకర్ మంద అపూర్వకు గవర్నర్ అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 7 ప్రభాతవార్త :**



ఇటీవల ప్రకటించిన యుపీఎస్‌సీ సివిల్స్ ఫలితాలలో 646ర్యాంకు సాధించిన మంద అపూర్వకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ అభినందనలు తెలియ చేశారు. హన్మకొం డలోని ఎక్సైజ్ కాలనీకి చెందిన మంద అపూర్వ మర్యాదపూర్వకంగా గవర్నర్‌ను కలిశారు. గవర్నర్ అపూర్వకు మెమెంటోను బహుకరించి శాలువాతో సన్మానం చేశారు. ఈసందర్భంగా గవర్నర్ అపూర్వను సివిల్స్ పరీక్ష ఎలా ప్రిపేర్ అయ్యారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి సమాజసేవ చేయాలని గవర్నర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఆచార్య మంద అశోక్‌కుమార్, రజనీదేవి పాల్గొన్నారు.

# ఎండలు మండిపోతున్నాయి, విద్యుత్ కోతలు వెంటాడుతున్నాయి

## -అప్రకటిత విద్యుత్ కోతలతో అల్లాడిపోతున్న మండల ప్రజలు

బోనకల్ (ప్రభాతవార్త):

ఎండలు మండిపోతున్నాయి. విద్యుత్ కోతలు వెంటాడుతున్నాయి. ఉదయం 9 గంటలు దాటిందంటే సూర్యుడు ఉగ్రరూపం ప్రదర్శిస్తున్నాడు. దీంతో ఇంటి నుంచి బయటకు రావడానికే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇళ్లలో ఫ్యాన్లు, లేదా కూలర్ కింద కూర్చోని కాస్త సేద తీరుదామంటే కరెంట్ ఉండటం లేదు. విద్యుత్ శాఖ అధికారుల అప్రకటిత కోతలతో మండల ప్రజలు అల్లాడిపోతున్నారు. రోజుకి ఐదు నుండి ఆరుసార్లు విద్యుత్ కోతలు ఉండడంతో ఉక్కపోతతో పిల్లల నుండి పెద్దల వరకు నానా అవస్థలు పడుతున్నారు. వేళాపాళలేని విద్యుత్



కోతలతో ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారు. ఎండాకాలం ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతుంటే రాత్రనక, పగలనక మండల ప్రజలకు విద్యుత్ కోతలు శాపంగా మారాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో విద్యుత్ కోతలు పెడుతుండటంతో ఎండకు కూలి పనులు చేసుకుని వచ్చే వాళ్లు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వేడి, ఉక్కపోత, దోమలతో ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. తరచూ విద్యుత సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నా వాటి నివారణకు చర్యలు తీసుకోవడంలో క్షేత్రస్థాయి అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని, మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏదైనా సందర్భంలో కరెంటు సమాచారం తెలుసుకునేందుకు విద్యుత్ శాఖ కార్యాలయాలకు ఫోన్ చేస్తే.. ఫోన్ ఎత్తి సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నారన్న వాదనలు ప్రజల నుంచి జోరుగా వినిపిస్తున్నాయి. ఇకనైనా విద్యుత్ కోతల భారీ నుండి ఉక్కపోతతో ఇబ్బంది ఉండకుండా చేయాలని, ఎండాకాలం ప్రజల బాధలు అర్థం చేసుకొని విద్యుత్ సరఫరాను సక్రమంగా అందించాలని విద్యుత్ అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

# వర్షాధారిత విస్తీర్ణాన్ని సేకరించాలి

మహబూబాబాద్, జూన్7, (ప్రభాతవార్త

జిల్లాలో వర్షాధారిత విస్తీర్ణాన్ని గ్రామాల వారిగా సేకరించాలని జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి ఎం.లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం వ్యవసాయ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేరకు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో వర్షాధారిత విస్తీర్ణ వివరాలు ఖచ్చితత్వంతో రెండురోజుల నిర్దిష్ట సమయంలో గ్రామఅభ్యుదయ రైతులు, సర్పంచ్లు, రైతుబంధు సమితి సభ్యులతో కలిసి సమగ్రంగా చర్చించి నివేదిక సమర్పించాలన్నారు. ఈ వివరాల సేకరణను మండల వ్యవసాయ అధికారులు సూక్ష్మంగా పరిశీలన చేసి ఖచ్చితమైన వివరాలను ఆన్లైన్లో గ్రామాలవారిగా పొందుపర్చాలని ఆదేశించారు. రైతుల యొక్క నీటిఆధారిత సాగు అనగా బోర్ల కింద సాగు,



చెరువుల కింద సాగు, బావుల కింద సాగు, కుంటల కింద సాగు, కాలువల కిందసాగు, లిఫ్ట్ ఇరిగేషన్ సాగుకు సంబందించిన సమగ్ర వివరాలను విస్తరణ అధికారుల వద్ద ఉండాలన్నారు. ఈ సమావేశంలో మరిపెడ ఎడిఎ శోభన్‌బాబు, టెక్నికల్ ఎడిఎ రాజనరేందర్, ఏవో సారయ్య, మండల వ్యవసాయ అధికారులు తిరుపతిరెడ్డి, రామారావు, రవీందర్, కుమార్‌యాదవ్, రాంజీ, ఉదయ్, వీరాసింగ్, వెంకన్న, రాకేష్, జావీద్, మురళి, మంజుఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ క్రీడాకారులపై లైంగికదాడులు హేయమైన చర్య

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, (ప్రభాతవార్త

రెజ్లింగ్ విభాగం మహిళ క్రీడాకారులపై రెజ్లింగ్ సమాఖ్య చీఫ్, బిజెపి ఎంపి బ్రిజ్‌భూషన్ శరణ్‌సింగ్ లైంగికదాడులకు పాల్పడడం సిగ్గుమాలిన చర్య దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పివోడబ్ల్యు జిల్లా కార్యదర్శి బొమ్మనబోయిన అనసూర్య, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి హలావత్ లింగన్నలు అన్నారు. బుధవారం వివిధ ప్రజాసంఘాల నాయకులతో కలసి పట్టణంలోని అంబేద్కర్‌సెంటర్‌లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా



వారు మాట్లాడుతూ.. దేశ రాజదాని సెంటర్‌లో రెజ్లింగ్ మహిళా క్రీడాకారులు దేశం గర్వపడేలా అనేక పథకాలు సాదిస్తే వారిపై రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ లైంగికదాడికి పాల్పడ్డాడని అతనిపై చర్యలు తీసుకోవాలని ఆందోళన చేస్తుంటే చర్చల పేరుతో అతన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మోడి ప్రభుత్వం అతన్ని వేనకేసుకొని రావడం సిగ్గుచేటన్నారు. వెంటనే అతన్ని అరెస్ట్‌చేయాలని లేనియెడల ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బానోత్ దేవేందర్, సర్వత కోటేష్, ఎండి జబ్బార్, తెలబోయిన లక్ష్మయ్య, కొలిపాక ఐలయ్య, రాంబాబు, లోకేష్, మంద పద్మ, ఎండి.కవిత, ఏకాంబరం, అనిత, జయమ్మ, పద్మ, మహేందర్, శ్రీను, కృష్ణ, పట్టాబి రమ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించని నీటిపారుదల శాఖ అధికారులు

మహబూబాబాద్, జూన్7, (ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ధిఉత్స వాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో బుధవారం నిర్వహించిన నీటిపారుదల శాఖ సాగునీటి దినోత్స వం సందర్భంగా అధికా రు లు ప్రోటోకాల్‌ను మరిచారు. అధికారంలో ఎలాంటి హోదా లేకున్నా వేదికపై ముందు వరుసలో కొంతమందిని కూర్చోబెట్టడం ఏంటని ప్రజలు గుసగుసలాడుతున్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలను, వార్డుకౌన్సిలర్‌లను వెనుకవరుసలో కూర్చోబెట్టి



ఏ హోదా లేని వారిని ముందు కూర్చోబెట్టారని ప్రజలు అంటున్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ ఉత్స వాలను నిర్వహిస్తుంటే కొంతమంది అధికారులు మాత్రం రాజకీయ నాయకులకు తొత్తులుగా మారారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సభలు సక్రమంగా నిర్వహించడంలో నీటిపారుదల శాఖ పూర్తిగా విఫలమైందని ప్రజలు అంటున్నారు. జెడ్పి సిఈవో రమాదేవి, డిపివో నర్సద లు సభ ముగిసే సమయానికి వచ్చారని, జిల్లా అధికారులే ఇలా వస్తే ఎలా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# నేరాలు-దారుణాలు

## వడదెబ్బకు పంప్ ఆపరేటర్ మృతి

అశ్వారావుపేట రూరల్, జూన్ 7 (ప్రభాతవార్త:



వడదెబ్బకు గురై అశ్వారావుపేట మేజర్ పంచాయతీ పంప్ ఆపరేటర్ మరణించడం జరిగింది. పంచాయతీ పరిధిలోని సంత మార్కెట్‌లో గల వాటర్ ట్యాంక్ వద్ద పంప్ ఆపరేటర్‌గా చేస్తున్న పోకల నాగరాజు(55) బస్టాండ్‌లోని మోటర్ ఆన్‌చేసే క్రమంలో వడదెబ్బకు గురై బస్టాండ్ ప్రాంగణంలో మరణించాడు.

## వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

కల్లూరు, జూన్ 07 (ప్రభాతవార్త

వృద్దురాలి మెడలో గొలుసు చోరీకి పాల్పడ్డ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని రామకృష్ణాపురం వద్ద బడ్డీ కొట్టు నడుపుకునే గుగులోతు మత్రి అనే మహిళ మెడలో నుంచి ఇద్దరు వ్యక్తులు బుధవారం ద్విచక్ర వాహనంపై వచ్చి మెడలో ఉన్న బంగారం గొలుసువు గుంజుకుని వెళ్ళినట్లు ఎస్సై రఘు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## భార్య చితి ఆరక ముందే భర్త మృతి

అన్నపురెడ్డిపల్లి, జూన్ 07 , (ప్రభాతవార్త

కుటుంబాలలో కలహాలు ప్రాణాల మీదకు తెస్తున్నాయి. చిన్న చిన్న కారణాలతోనే ఆత్మహత్యలు చేసుకునికుటుంబ సభ్యులకు తీరని లోటుతో పాటు పుట్టిన పిల్లలను అనాథలు చేస్తున్నారు. మండల పరిధిలోని జానకీపురం గ్రామంలో కోలా అఖిల (23) అనే గృహిణి తన భర్త మద్యానికి బానిసై వేదిస్తున్నాడనే కారణంతో ఇంట్లోకుటుంబ సభ్యులు ఎవరూలేని సమయంలో మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. ఆమె మరణంతో మనోవేదనకుగురైన భర్త వెంకటేశ్వరరావు మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా కుటుంబ సభ్యులుగమనించి ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో బుధవారం మృతి చెందాడు. భార్య చితిమంటలుఆరక ముందే భర్త కూడా మృతి చెందటంతో వారి పిల్లలు అనాధలుగా మిగిలారు. ఇలాంటి పరిస్థితి ఎవరికీ రాకూడదనిఇద్దరు చిన్నారులను దగ్గరు తీసుకుని తాత ఏడుస్తున్న తీరు పలువుని కలచి వేసింది. తమ తల్లితండ్రులు మరణించారనేవిషయం కూడా అర్ధంకాని పిల్లల దీనపరిస్థితిని చూసి బందువులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్థిక సాయం కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

కామేపల్లి, జూన్ 7 (ప్రభాతవార్త:

వెనుకబడిన వర్గాలకు చెందిన అన్ని కులవృత్తులు, చేతివృత్తుల వారికి ప్రభుత్వం రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేయనుందని ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి బుధవారం తెలిపారు.ఆర్థిక సాయం పొందగోరు వారు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కుల, ఆదాయ ధృవీకరణ పత్రములు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పాస్‌ఫోటో, బ్యాంక్ అకౌంట్ వివరములతో ఆన్‌లైన్ ఈ నెల 20వ,తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.18 నుండి 55సంవత్సరాల లోపు వయస్సు కలిగి, రూ. లక్షన్నర లోపు వార్షికాదాయం కలిగిన వారు అర్హులని తెలిపారు.5ఏళ్ళ లోపు ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం పొందిన వారు అనర్హులని తెలిపారు.ఆన్‌లైన్ అనంతరం ధరఖాస్తు ఫారంకు ఆయా జిరాక్స్ కాఫీలను జతపరచి కామేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు.

## రైల్వేశాఖ మంత్రి రాజీనామా చేయాలి

ఆలేరు, జూన్ 7, (ప్రభాతవార్త:

కేంద్ర రైల్వే శాఖ నిర్లక్ష్యం కారణంగా, ఒడిస్సా రాష్ట్రంలోని బాలేశ్వర్ జిల్లా బహనగా రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన ఘోర రైలు ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాధ్యత వహించాలని, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రమాదానికి బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని, సీపీఐఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాదం కారణంగా వందలాది మంది ప్రయాణికుల ప్రాణాలు బలి తీసుకుందని, వేలాది మందిని క్షతగాత్రులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వేలలో ప్రయాణికుల రక్షణను, ప్రభుత్వం గాలికి వదిలేసిందని రైల్వే వ్యవస్థలో మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకుండా తాత్సారం చేయడం వల్ల ప్రజల ప్రాణాలు గాలిలో పెట్టిన దీపాలుగా మారుతున్నాయని అన్నారు.




## ఆశాలకు ఎగ్జామ్‌ను వెంటనే రద్దు చేయాలి

**-పారితోషికాలను రూ.18వేలకు పెంచి**

**ఫిక్స్ వేతనం నిర్ణయించాలి**

**-సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మచారి డిమాండ్**

చర్ల ప్రభాతవార్త:



కొయ్యూరు సత్యనారాయ ణపురం పిహెచ్సిల పరిధిలో జరిగిన ఆశ వర్కర్ల సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మచారి మాట్లాడారు. అనేక సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశ వర్కర్లు పేద ప్రజలకు సేవలందిస్తున్నారు. ఆసుపత్రుల్లో డెలివరీలుగా చేయించడం ద్వారా మాత శిశు మరణాలను తగ్గించడంలో ఆశ వర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇంకా అనేక ఆరోగ్య సేవలను ప్రజలకు ఆశ వర్కర్లు నిరంతరం అందిస్తున్నారు. ఇన్ని పనులు నిర్వహిస్తూ ఇంత సీనియార్టీ ఉన్న ఆశ వర్కర్లను కొత్త ఎగ్జామ్ నిర్వహిస్తామని, ఎగ్జామ్ ఉత్తీర్ణత సాధిస్తేనే ఆశ వర్కర్లుగా సర్టిఫికెట్ ఇస్తామని, ఫెయిల్ అయితే ఆశలను విధుల నుండి తొలగిస్తామని ప్రభుత్వం చెప్పడం అత్యంత దుర్మార్గమని ఇది ఆశలను కించపరచడంతోపాటు ఆశల సీనియార్టీని తగ్గించి ఉద్యోగ భద్రత లేకుండా చేయడం తప్ప మరొకటి కాదు. ఆశలకు నష్టం కలిగించే ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆశ యూనియన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో సీఐటియూ మండల నాయకులు శ్యామల వెంకట్, కెవిపిఎస్ మండల కార్యదర్శి మచ్చ రామారావు, ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు బాలాజీ, ఆశా వర్కర్ మండల అధ్యక్షురాలు రంబయి, ఆశ మండల కార్యదర్శి సాయం చంద్రకళ, హైమా, సుశీల, లీలావతి, ఉష, సవిత, రాధా, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 4వ రోజుకు చేరిన బడిబాట కార్యక్రమం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట 4వ రోజు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు ముందుగా ఎంపీపీఎస్ బూర్గంపహాడ్ పాఠశాలను సందర్శించి అక్కడ 5వ తరగతి పూర్తి అయిన విద్యార్థులు వివరాలు సేకరించారు. తరువాత బూర్గంపహాడ్ పోలీసుస్టేషన్ రోడ్డు ముదిరాజ్ బజార్‌లో గల విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్య పథకాలను వివరించి, ప్రభుత్వ బడులలోనే తమ పిల్లలను చేర్పించాలని కోరగా తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించారు. బుధవారం విద్యార్థులను 6వ తరగతిలో చేర్చుకున్నామని తెలిపారు.

## బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిల నియామకం

**-ఉపాధ్యక్షులుగా కే.వీ.రమణ,**

**జిల్లా ప్రధాన కార్యదర్శిగా జీ.దామోదర్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో బహుజన్ సమాజ్ పార్టీని (బీఎస్పీ) బలమైన శక్తిగా నిర్మాణం చేయుటలో భాగంగా బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ సూచనల మేరకు కే.వీ.రమణని జిల్లా ఉపాధ్యక్షుడిగా, గాడిద దామోదర్‌ని భద్రాద్రిజిల్లా ప్రధాన కార్యదర్శి నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు ఇర్పా రవికుమార్‌దొర ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా కే.వీ.రమణ, గాడిద దామోదర్‌లు మాట్లాడుతూ .. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ మాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తానని జిల్లాలో బూత్ కమిటీల నిర్మాణం ద్వారా పార్టీలో బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో కార్యకర్తలను సమన్వయం చేసి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా వీరికి జిల్లా కమిటీ నియోజకవర్గ కమిటీ, రాష్ట్ర కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# పూర్తయిన బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక

**-డీడీ ట్రైబల్ వెల్ఫేర్,**

**ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్**

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో గల మూడు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు 2023-24 సంవత్సరమునకు గాను ఇంగ్లీష్ మీడియంలో 3వ తరగతి, 5వ తరగతి, 8వ తరగతి, 115 సీట్లకు కేటగిరీల వారీగా బాల బాలికలను లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్, ఇన్చార్జి ఆర్సిఓ గురుకులం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం పిఎంఆర్సి భవనంలోని సమావేశ మందిరంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ఎంపిక కొరకు కమిటీ సభ్యులు, తల్లిదండ్రుల సమక్షంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా బాల, బాలికల చేతనే లాటరీ పద్ధతిలో కేటగిరీల వారీగా ఎంపిక చేసామని అన్నారు. మొత్తం 963 మంది బాలబాలికలు బెస్ట్ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకున్నారని, వీటిలో 3వ తరగతిలో 57 సీట్లకు గాను లంబాడా తెగకు చెందిన బాలికలకు 5 సీట్లు, జనరల్‌లో బాలురు, బాలికలకు 11 సీట్లు, కోయా తెగల బాలికలకు 11 సీట్లు, జనరల్‌లో 22 సీట్లు, నాయక పోడ్ తెగల బాలికలకు ఒకటి, జనరల్‌లో రెండు సీట్లు, కొండ రెడ్ల బాలికలకు రెండు, జనరల్‌లో మూడు, మొత్తం 57 సీట్లు, ఐదవ తరగతిలో లంబాడా తెగలలో బాలికలకు మూడు, జనరల్‌లో 5 కోయ తెగలలో బాలికలకు ఆరు సీట్లు, జనరల్‌లో 11 సీట్లు, నాయక పోడ్ తెగలలో జనరల్‌లో ఒకటి, కొండ రెడ్ల తెగలకు బాలికలకు ఒకటి, జనరల్ రెండు, మొత్తం 29 సీట్లు, 8వ తరగతిలో లంబాడా తెగలలో బాలికలకు మూడు సీట్లు, జనరల్‌లో ఆరు సీట్లు, కోయ తెగలలో బాలికలు ఆరు సీట్లు, జనరల్‌లో 11 సీట్లు, నాయకపోడు తెగలలో జనరల్‌లో ఒకటి, కొండ రెడ్ల తెగలలో బాలికలకు ఒకటి, జనరల్‌లో రెండు సీట్లు, మొత్తం 29 సీట్లకు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగిందని, లాటరీ పద్ధతిలో ఎంపిక కాపాడిన బాల, బాలికలకు ఈనెల 15వ తారీఖు కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తామని, ఈ కౌన్సిలింగ్ దివ్యాంగులు, చెవిటి, మూగ పిల్లలు గనుక వస్తే ముందుగా వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఓ రమణయ్య, భద్రాచలం ఏటిడీఓ నరసింహారావు, దమ్మపేట ఏటిడిఓ చంద్రమోహన్, గురుకుల విభాగం పర్యవేక్షకుడు కృష్ణార్జున, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీలాబాయ్, సిబ్బంది రంగయ్య, రమణమూర్తి, ప్రసాద్, సురేష్, పిఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను పరిశీలించిన అధికారులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం జరిగే చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని దుమ్ముగూడెం ఎంపీడీవో ముత్యాలరావు, ఎంపీపీ రేసులక్ష్మి, ఇరిగేషన్ అధికారులు బుధవారం పరిశీలించారు. గంగోలు గ్రామసమీపంలోని చెరువు వద్ద దశాబ్ది ఉత్సవాలు నిర్వహించే ప్రదేశాన్ని ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, ఎం.డీ.జానిపాషా, దామెర్ల శ్రీనివాసరావు, మోతుక్కూరి శ్రీకాంత్, పలువురు అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాదం సంబవించి ఇల్లు దగ్ధం

**-రూ.4లక్షల ఆస్తినష్టం**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్‌కు కాలనీలో గల తోకల పకీరయ్యకు చెందిన తాటాకుల ఇల్లు ప్రమా దవశాత్తు అగ్నిప్రమాదానికి గురై దగ్ధమ య్యింది. అగ్ని ప్రమాదం సంబవించడంతో ఇది గమనించిన స్థానికులు మంటలను ఆరిపే ప్రయత్నం చేస్తూ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటినా సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ అగ్నిప్రమాదంలో డబ్బులు, బంగారం,వస్తువులతో కలిపి సుమారు రూ.4లక్షల ఆస్తినష్టం జరిగినట్లు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఆర్.సూర్యరావు, పీ.శేఖర్, ఎస్కే అయూబ్, ఎల్.శివాజీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముస్కాన్‌కు ఎంపికవ్వడం హర్షణీయం

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాచలంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజనులకు 24 గంటలు అత్యుత్తమమైన వైద్య సేవలు అందించడంతోపాటు, నవజాత శిశు సంరక్షణ, పోషకాహార పునరావాస కేంద్ర విభాగాలలో సేవలు అందించినందుకు గాను కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్ క్వాస్‌లో భాగంగా ముస్కాన్‌కు ఎంపికైనందుకు చాలా సంతోషమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ అన్నారు. బుధవారం భద్రాచలం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి ముస్కాన్‌కు ఎంపిక అవడంతో ప్రాజెక్టు అధికారిని వైద్య శాఖ అధికారులు తన ఛాంబర్‌లో ఆయనను కలిసి సన్మానించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ.. ఆదివాసుల సంక్షేమం కొరకు, వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనించి, కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించుటగాను ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి అన్ని రకాల వసతులు కల్పించడం గాను ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి అన్ని రకాల వసతులు కల్పించడం వలన గిరిజనులకు వారి పిల్లలకు నాణ్యమైన వైద్య సదుపాయం అందించడం జరుగుతుందని, దీనివలన కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్ క్వాస్‌లో భాగంగా ముస్కాన్‌కు ఎంపిక అవడంతో ఏడాదికి రూ.3లక్షల చొప్పున మూడేళ్లలో రూ.9లక్షల ప్రోత్సాహకం కింద వైద్యశాలకు అందుతుందని, దీనితో అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు రానున్నాయని ఆయన అన్నారు. ఏప్రిల్ 21 నాడు ముస్కాన్ బృందంలోని నిపుణులు ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారని, ఇందులో చిన్నపిల్లలకు అందుతున్న సేవలను పరిశీలించారని, నవజాత శిశువులకు అందుతున్న చికిత్సలను గుర్తించారని, ఏరియా ఆస్పత్రిలో పిల్లలు నవజాత శిశు సంరక్షణ, పోషకాహార పునరావాస కేంద్రం విభాగంలో 83% ఫలితాన్ని సాధించి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మన్యం ఆసుపత్రులకు ఆదర్శంగా నిలవడంతో ఈ సందర్భంగా వైద్య శాఖ సిబ్బందిని అభినందిస్తున్నట్లు ఆయన తెలుపుతూ, గిరిజనులకు ఈ విధంగానే ప్రేమతో అన్ని రకాల వసతులు కల్పించి వైద్యం చేస్తే తప్పకుండా మునుముందు మన్యం ఆసుపత్రులకు ప్రత్యేకమైన గుర్తింపులు రావడమే కాక, ఆసుపత్రుల అభివృద్ధికి ప్రోత్సాహంగా నిధులు రావడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జెవిఎల్ శిరీష, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ చైతన్య, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎంసిహెచ్ రాయుడు, ఆర్ఎంఓ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ శృతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యరంగాన్ని కాపాడుకుందాం

## -నాణ్యమైన విద్య,సౌకర్యాలతో బోధన- బడిబాటలో ఉపాధ్యాయులు



**మధిర,జూన్6ప్రభాతవార్త**

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అందిస్తున్న మౌళిక సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని ఉపాధ్యాయులు తల్లితండ్రులను కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంవత్సరం ఆరంభం నేపధ్యంలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో బాగంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల ఇంటిబాటపడుతున్నారు. గ్రామాలలో విద్యార్థుల ఇండ్లకు వెళ్ళి వారి తల్లితండ్రులను కలిసి ప్రభుత్వపాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యాభోదన, మధ్యాహ్నభోజనం, ఉచిత పుస్తకాలు,నోట్‌బుక్,వర్క్‌బుక్స్ ,యూనిఫాంలతో అందించడంతో పాటు ప్రభుత్వం ఈఏడాది నుండి విద్యార్థులకు అల్పాహారం కింద రాగిజావను అందించేందుకు ఏర్పాట్లు చేసిందని వివరించడం జరుగుతోంది. సబ్జెక్టుల వారిగా నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యార్థుల భావిభవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రయివేటు పాఠశాలలకు, కార్పోరేటురంగానికి భిన్నంగా విద్యాభోదనను చేయడమే కాకుండా, ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ విద్యార్థుల్లో చదువుపట్ల శ్రద్దను పరిక్షలకు ధైర్యంగా హాజరయ్యేవిధంగా వారిని తీర్చిదిద్దడం జరుగుతోందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు మెరుగైన రీతిలో పదోవతరగతిలో ఉత్తీర్ణత సాధించడం, తద్వారా ట్రిపుల్‌ఐటి, ఇంజనీరింగ్,మెడికల్ వంటి ఉన్నత చదువులకు అర్హత సాధించడం గుర్తించాలని ప్రచారంలో కోరుతుండడం జరుగుతున్నది. ఈక్రమంలో ఆయా పాఠశాలల పరిధిలో మెరిట్‌సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు తమవెంట తీసుకుని బడిబాట కార్యక్రమాన్ని కొనసాగిస్తుండడం సత్ఫలితాలనిస్తుందని చెప్పవచ్చు. మాటూరు ఉన్నతపాఠశాల, మడుపల్లి ఉన్నతపాఠశాల,సిరిపురంహైస్కూల్ ల పరిధిలోనూ,మండల పరిధిలోని అన్ని ప్రాధమిక పాఠశాలలు,ప్రాధమికోన్నత పాఠశాలల పరిధిలో ఈప్రక్రియ విజయవంతం అయ్యేందుకు ఉపాధ్యాయులు కృషిచేస్తున్నారు. కాగా ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న బడిబాటకు మిశ్రమస్పందన లభిస్తోంది. ఇప్పటికే అనేక ప్రయివేటు పాఠశాలల యంత్రాంగం, ఉపాధ్యాయులు విద్యార్థుల వేటలో ఉండడం, తరగతుల ఉత్తీర్ణతతో అవే పాఠశాలల్లో విద్యార్థులను కొనసాగించే దిశగా విద్యార్థుల తల్లితండ్రులు ఉండడం గమనించాల్సిన అంశంగా మారింది.

## 25న బహిరంగ సభను విజయవంతం చేయండి



**ఎర్రుపాలెం ప్రభాతవార్త:**

ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయియంలో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన మండల కాంగ్రెస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభా పక్షనేత మల్లు భట్టి విక్రమార్క ప్రజాసమస్యలపై చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఈనెల 25వ తేదీన ఖమ్మం పట్టణంలో ముగింపు చేయబోతున్న సందర్భంగా ఖమ్మం పట్టణం నందు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడమైనది. ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయి నాయకులు (ఢిల్లీ అగ్రనాయకులు), రాష్ట్ర స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరౌతున్నారు. కావున ఎర్రుపాలెం మండలం నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్ని వర్గాల ప్రజానీకం పాల్గొని ఈ పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కడియం శ్రీనివాసరావు, కంచర్ల వెంకటనర్సయ్య, అనుమోలు వెంకట కృష్ణారావు, షేక్ ఇస్మాయిల్, మల్లెల లక్ష్మణ్‌రావు, బూసిపల్లి వెంకటరెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి, పిల్లి బోస్‌బాబు, గుడేటి బాబురావు, నంద్రు జనార్ధన్, సూరంశెట్టి రాజేష్, దేవరకొండ అనిల్‌కుమార్, సగ్గుర్తి వెంకటనారాయణ, తలపురెడ్డి రామిరెడ్డి, శీలం వెంకటరామిరెడ్డి, బాబురెడ్డి, దేవరకొండ చిన్న, వెంకటేశ్వర్లు, వేములపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

**మోతె, జూన్ 7, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పించిందని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు అనంతుల వెంకన్న అన్నారు. బుధవారం మండల పరిధిలోని బుర్కచర్ల గ్రామంలో ప్రొపెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న బోజన సౌకర్యం, ఆంగ్ల విద్యతో పాటు ఉచిత దుస్తులు, ప్రభుత్వ సరఫరా చేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అధ్యయన కేంద్రాల ద్వారా యువతలో చైతన్యం




**బోనకల్ ప్రభాతవార్త:**

జీనియస్, అధ్యయన కేంద్రాల ద్వారా యువతలో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేయనున్నట్లు పల్లెప్రపంచం సర్వీస్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో పల్లెప్రపంచం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొప్పాళ్ళ సీతారామయ్య 27వ వర్ధంతి సభ నిర్వహించారు. కిలారు అఖిల అధ్యక్షతన జరిగిన సభలో పల్లా కొండలరావు మాట్లాడుతూ.. కోవిడ్ సమయంలో ఆగిన జీనియస్, అధ్యయన కేంద్రాలు తిరిగి నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రకృతి జీవన విధానం ద్వారా గ్రామీణాభివృద్ధిని సాధించేందుకు, అధ్యయనం ద్వారా యువతలో ఆరోగ్యకరమైన మంచి అలవాట్లను పెంపొందించేందుకు పెల్లప్రపంచం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లెప్రపంచం సభ్యులు కొండేటి అప్పారావు, రచ్చా మధుసూదన్‌రావు, గ్రామ మాజీ సర్పంచ్ బూసి వెంకటేశ్వర్లు, సర్పంచి యర్రంశెట్టి సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు బొగ్గవరపు సోమయ్య, బీఆర్ఎస్ నాయకులు తన్నీరు పుల్లారావు, తెలుగుదేశం నాయకులు ఏసుపోగు నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు బండి శ్రీనివాసరావు, తోటకూర మాధవరావు, దారెల్లి ఆంజనేయులు, షేక్ హస్సాన్ సాహెబ్, పరిటాల కొండలరావు, ఇమ్మడి వెంకటేశ్వర్లు, వజ్రాల రాధాకృష్ణమాచార్యులు, గ్రామ ప్రముఖులు సాతెల్లి ఈశ్వరాచారి, షేక్ మాస్తాన్, బాలు బోస్, మండెపుడి అప్పారావు, తాళ్ళూరి రామారావు, దారెల్లి వెంకటేశ్వర్లు, యడ్డపల్లి కొండలరావు, ఏడ్నూతల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా పలువురు సీతారామయ్య చిత్రపటానికి పూల్లు చల్లి నివాళులర్పించారు. గ్రామంలోని సీతారామయ్య స్థూపం వద్ద ఎర్రజెండాను ఆవిష్కరించారు. 2023లో గ్రామస్థాయిలో జీనియస్ నిర్వహణకు అయ్యే ఖర్చులతోపాటు రూ.10వేల ప్రైజ్ మనీని ఇస్తామని సీతారామయ్య కుటుంబసభ్యులు ప్రకటించారు. జూన్ నెలాఖరులోపు జీనియస్ 2023(థర్డ్ సీజన్) కార్యక్రమంను చొప్పకట్లపాలెం గ్రామస్థాయిలో నిర్వహించనున్నట్లు పల్లా కొండలరావు తెలిపారు. జీనియస్ సెకండ్ సీజన్‌లో విజేతలకు ప్రైజ్ మనీని కూడా ఇదే సభలో అందజేయనున్నట్లు తెలిపారు.




## 25న పీపుల్స్‌మార్చ్ ముగింపు-

### బహిరంగసభను విజయవంతానికి కృషిచేయండి



**మధిరటౌన్,జూన్7ప్రభాతవార్త**

మధిర శాసనసభ్యుడు సిఎల్‌పినాయకుడు మల్లుభట్టివిక్రమార్క నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ మహాపాదయాత్ర ఈనెల 25న ముగియనున్నదని కాంగ్రెస్‌పార్టీ నాయకులు తెలిపారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయం కేశవ్‌భవన్‌లో సమావేశాన్ని నిర్వహించారు. 25న ఖమ్మం లో మహాపాదయాత్ర ముగియనున్నదని, ఆరోజు భారీ బహిరంగసభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసభకు ఎఐసిసి నాయకులతో పాటు పిసిసినాయకత్వం పెద్దఎత్తున్న హాజరుకానున్నదని, ఈసభను విజయవంతం చేయడం కోసం ప్రతిఒక్క నాయకుడు,కార్యకర్త కృషిచేయాలని మండల,పట్టణ కమిటిల అధ్యక్షులు సూరంశెట్టికిశోర్,మిర్యాలరమణ కోరారు.

## ఘనంగా సాగునీటి దినోత్సవం



**మధిరటౌన్,జూన్7ప్రభాతవార్త**

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో బాగంగా బుధవారం సాగునీటిదినోత్సవాన్ని నిర్వహించారు. మధిర పట్టణంలోని వైరా నదికి పూజలుచేసి హారతిని సమర్పించి పూలు వదిలారు. ఈకార్యక్రమంలో జడ్పీచైర్మన్ లింగాలకమల్‌రాజ్, సీడ్స్‌కా.చైర్మన్ కొండబాలకోటేశ్వరరావు,మధిర మండల,పట్టణ బిఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల్లో అన్నప్రాసన వేడుకలు



**ఎర్రుపాలెం ప్రభాతవార్త:**

అంగన్వాడీ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం భీమవరం, గుంటుపల్లి, గోపవారం గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల నందు అన్నప్రాసన కార్యక్రమం చేయుట జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు జయలక్ష్మి, కోట శ్రీనివాసరావు, ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, ఉపసర్పంచ్ వెంకటకృష్ణారావు, వార్డు మెంబర్ రామారావు, అంగన్వాడీ టీచర్స్ మాధవి, మండదపు రాజేశ్వరి, నాగమణి, లక్ష్మి తిరుపతమ్మ, ఆయాలు అరుణ, రమణ, వివోలు కృష్ణవేణి, త్రివేణి, ఆశా వర్కర్ రాధా, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## ఈ నెల 10 నుంచి బాస్కెట్‌బాల్ పోటీలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 7 - ప్రభాతవార్త:*

సరళ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ నేతృత్వంలో రెండు జిల్లాల స్థాయి బాస్కెట్ బాల్ పోటీలను ఈ నెల 10, 11 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు సెక్రటరీ అశోక్ తెలిపారు. పురుషులు, స్త్రీల బాస్కెట్ బాల్ పోటీలను రెండు రోజుల పాటు సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు.

## చిన్ననాగారం ఎంపిటీసి మృతి

*ఇనుగుర్తి, జూన్ 7, ప్రభాతవార్త*



మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన ఎంపిటీసి గుగులోతు లక్ష్మన్‌నాయక్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందటంతో స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ మృతుని భౌతికాయానికి పూలమాలవేసి నివాళ్ళర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళ్ళర్పించిన వారిలో కేంద్రమాజీ మంత్రి బలరాం నాయక్, జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి మాదవి, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, డాక్టర్ మురళినాయక్, నునావత్ రాధ, భారస రాష్ట్ర నాయకులు వద్దిరాజు కిషన్, కేసముద్రం మార్కెట్‌చైర్మెన్ దీకొండ వెంకన్న, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్ యాదవ్, మండల కాంగ్రేస్ అధ్యక్షులు బైరు అశోక్, సర్పంచ్ జయపాల్‌రెడ్డి, బైరు శ్రీనివాస్, ఉప సర్పంచ్ మద్దెల సైదమ్మ కరుణాకర్, కాంగ్రేస్ గ్రామశాఖ అధ్యక్షులు తమ్మెడపెల్లి సతీష్, దాసిరి ప్రకాష్‌తోపాటు పలువురు నివాళ్ళర్పించారు.

## పేద రైతులకు లేగ దూడెల పంపిణీ : మహేష్ అగర్వాల్

*ఇనుగుర్తి, జూన్ 7, ప్రభాతవార్త*



దేశానికి రైతే వెన్నెముక పేద రైతులను ఆదుకునేందుకు మహాలక్ష్మి గోశాల ఆధ్వర్యంలో లేగ దూడెలను పంపిణీ చేస్తున్నట్లు తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ ఆగర్వాల్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని కోమటిపెల్లి గ్రామంలో మహేష్ ఆగర్వాల్ చేతుల మీదుగ పదిమంది రైతులకు లేగదూడెలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతులకు లేగదూడెలు వ్యవసాయంలో ఎంతో ఉపయోగడనున్నాయన్నారు. వ్యవసాయంలో లేగదేడెలను కొనలేని పేద రైతులకు గోశాల ద్వార ఉచితంగా అందచేయడం జరుగుతుందన్నారు. గోవులను కాపాడుకునెందకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. గోవు పేడగోవు మూత్రంతో సహాజసిద్ధ ఎరువును తయారు చేసుకుని వీటిని పంటదుక్కిల్లో పోసుకున్నట్లైయితే రైతులకు పంటల్లో దిగుబడి పెరుగుతుందన్నారు. రాబోవు రోజుల్లో ముస్లీంలకు బక్రీద్ పండుగ ఉన్నందున పశువులను పశువదశాలలకు తరలించకుండ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు, రైతులకు పశువులను తరలించేవారు కనబడితే స్థానిక గోశాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర అధ్యక్షులు రాజేశ్వర్‌రావు, గోశాల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, రమేష్, గ్రామ ఉపసర్పంచ్ యాకయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

*కొత్తగూడెం, జూన్ 7 - ప్రభాతవార్త:*



ఈ నెల 11వ తేదీన ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జరిగే లక్ష గొంతుల రణ నినాదం ప్రజగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని హమాలీ, ఆటో, కారు, తాపీ, రైతుబజార్, కూరగాయలు, పండ్లు, సిమెంట్, సంఘాల అడ్డాలతో పాటు చమన్ బస్తీ, బర్మాక్యాంప్, సన్యాసిబస్తీ,



బర్లిపిట్, నెహ్రూ బస్తీ తదితర ఏరియాల్లో జరిగిన సభాల్లో జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాతో కలిసి ఆయన మాట్లాడారు. కష్టజీవులకు, కర్షకులకు, పేద వర్గాలకు, అసంఘటిత రంగ కార్మిక వర్గానికి ఉండటానికి ఇండ్లు, చదువుకోవడానికి ఉచితంగా విద్య, నిరుద్యోగులకు ఉపాధి, వైద్యం, పెన్షన్ సౌకరనయం ప్రభుత్వమే కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. కష్టజీవుల పక్షాన పోరాడేది ఎర్రజెండానే అని, ఓడినా గెలిచినా ప్రజలకు అండగా ఉంటామన్నారు. ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో అన్ని వర్గాల ప్రజలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల జమలయ్య, గెద్దాడి నగేష్, మాచర్ల శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాస్‌రెడినడ, కందుల భాస్కర్, పిడుగు శ్రీనివాస్, అబ్బులు, కృష్ణ, బత్తు నజీర్, సత్యనారాయణ, జలీల్ పాషా, రవీందర్‌లు పాల్గొన్నారు.

# ఎగ్జిబిషన్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని నగర మేయర్ నీరజకి వినతి

**-నిబంధనలను పాటించకపోతే ఎగ్జిబిషన్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటాం**

**- నగర మేయర్ పునుకొల్లు నీరజ**

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*



నాసిరకమైన పరికరాలతో, అన్ని రకాల పర్మిషన్స్ తీసుకోకుండా ప్రమాద నిలయంగా ఉన్న ఖమ్మం పెవిలియన్ ఎగ్జిబిషన్‌పై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యేదర్శి షేక్ బషీరుద్దీన్ అన్నారు. పర్మిషన్ తీసుకోకుండా నాసిరకమైన పరికరాలతో నడుపుతున్న ఖమ్మం ప్రవీణ్ గ్రౌండ్ ఎగ్జిబిషన్ యాజమాన్యాలపై చర్యేలు తీసుకోవాలని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మేయర్ పునుకొల్లు నీజరకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ.. నిబంధనకు విరుద్ధంగా ఎగ్జిబిషన్ నిర్వహిస్తే నిర్వాహకులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ.. నాశరకమైన పరికరం ఉపయోగిస్తున్న పాటుగా, ఎక్కువ ధరలు పెట్టి నగర ప్రజలను మోసం చేస్తున్నారని, ఏ పరిస్థితులైన ఆ నాసిరకం పరికరాలు కిందపడితే పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని, తుప్పు పట్టిన యంత్రాలు, పాడైపోయిన పరికరాలు, కాలం తీరిన వస్తువులతోనే ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారని, ఇలాంటి యాజమాన్యాలపైన కచ్చితంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాదని, ప్రమాదం జరగకముందే అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచన చేశారు. డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు చింతల రమేష్, కూరపాటి శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు రావులపాటి నాగరాజు, యాట రాజేష్, నాయకులు గోపి, ‌దితరులు పాల్గొన్నారు.

# సాగునీటితో తెలంగాణ ప్రగతి సాధించింది

**తెలంగాణ రాకతో ముఖచిత్రం మారింది : జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**

*నర్సింహులపేట, జూన్ 7, ప్రభాతవార్త*



సాగునీటితో తెలంగాణలో పాడిపంటలు పుష్కలంగా పండటంతో ఎంతో ప్రగతి సాధించిందని, దీనికి తోడు తెలంగాణ రావడంతో ముఖ చిత్రమారిందని జిల్లా కలెక్టర్ శశాంక, స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సాగునీటి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా జిల్లా కలెక్టర్ శశాంక; ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే రెడ్యానాయక్ సాగునీటికి సంబందించిన ప్రాజెక్టు అభివృద్ధి పనులను డాక్యుమెంటరీ మిని వెండి తెరపై వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ....సాగునీటితో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. డోర్నకల్‌లో 350 చెరువులు కాలువల నీటితో నింపిన ఘనత కేసిఆర్‌దే అన్నారు. నియోజకవర్గంలోని ఆకేరు, మున్నేరు, పాలేరు వాగులపై 43 చెక్‌డ్యాంలను కట్టామన్నారు. కాళేశ్వరం నీటితో చెరువుల కళకళలాడుతుండటంతో రైతులు ఆనందంలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈఈ సుదర్శన్‌రావు, డిఈలు రాజ్‌కుమార్, సంజీవ, వినయ్, బాబు, స్థానిక మండల ప్రజాప్రతినిధులు ఎంపిపి టేకుల సుశీల యాదగిరిరెడ్డి, చిన్నగూడురు ఎంపిపి పద్మవెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ వేముల రజితరాంరెడ్డి, వైస్ ఎంపిపి దేవేందర్ నాయక్, ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి, తహాశీల్దార్ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్ కృషితో
# తెలంగాణ పాడిపంటలతో కళకళలాడుతోంది

**- రాష్ట్రానికి గుండె కాయల కాళేశ్వరం ప్రాజెక్టు**

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



చుంచుపల్లి, జూన్ 7 - ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో కళకళలాడుతోందని, రాష్ట్రానికి గుండెకాయల కాళేశ్వరం ప్రాజెక్టు నిలిచిందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని భువనగార్డెన్స్‌లో బుధవారం జరిగిన సాగునీటి సంబురాల్లో కలెక్టర్ అనుదీప్‌తో కలిసి ఆయన జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ కృషి, పట్టుదలతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని, మిషన్ కాకతీయ



ద్వారా చెరువుల పునరుద్ధరణ చేసిన ఘనత మన సీఎందేనని అన్నారు. రాష్ట్రంలో సాగునీటి రంగంలో సమూల మార్పులు తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే చెదుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీలు బదావత్ శాంతి, భూక్యా సోనా, విజయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, డీపీఆర్‌వో శ్రీనివాస్, ఇరిగేషన్ ఎస్‌ఈ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దర్ వనమా కృష్ణప్రసాద్, ప్రసాద్, పాల్వంచ కమిషనర్ శ్రీకాంత్, ఈఈ అర్జున్, డీఈ రాంబాబు, చంద్రశేఖర్, భాస్కర్, రాణి, నాయకులు కాసుల వెంకట్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, ఎంపీటీసీలు కూసన వీరభద్రం, భూక్యా రుక్మిణి, కో ఆప్షన్ సభ్యులు ఆరీఫ్‌ఖాన్, సర్పంచ్‌లు ధనలక్ష్మి, తాటి పద్మ, మోతి, గోవిందు, టీబీజీకేఎస్ నాయకులు రజాక్, తిరుపతిరావు, బీఆర్ఎస్ నాయకులు పెయింటర్ రాజేష్, బొమ్మిడి శ్రీకాంత్, పోకల నగేష్, మల్లెల శ్రీరాంమూర్తి, భీముడు, మంగ్యా, గాజుల సీతారామయ్య, లచ్చిరాం, చిరంజీవి, రాజుగౌడ్, తొగరు రాజశేఖర్, చిన్నా, గద్దం వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఇరిగేషన్ అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ నెల 10న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



కొత్తగూడెం లీగల్, జూన్ 7 - ప్రభాతవార్త: జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ ఆదేశాల మేరకు ఈ నెల 10వ తేదీన జిల్లా కోర్టుల్లో జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. రాజీపడదగిన సివిల్, క్రిమినల్, మనోవరితన, మోటార్ వాహన ప్రమాద కేసులు, బ్యాంకు ప్రీలిటిగేషన్ కేసులను రాజీమార్గం ద్వారా సామరస్యంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కని అవకాశం అని తెలిపారు. కోర్టుల్లో పరిష్కారం కాని పెండింగ్ కేసులను ఇరుపక్షాలు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం, ఇరువురు మనసులను గెలుచుకోవచ్చని న్యాయమూర్తి అన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



లక్ష్మీదేవిపల్లి, జూన్ 7 - ప్రభాతవార్త: లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు ఈ నెల 10వ తేదీన జరిగే నేషనల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, మీకు తెలిసిన వాళ్ల మీద, మీ బంధువుల మీద ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకునేందుకు అవకాశం ఉందని లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్ తెలిపారు. రాజీచేసుకునే ఇరు వర్గాలు జూన్ 10న త్రీటౌన్ స్టేషన్‌కు వస్తే వారిని కోర్టులో ప్రవేశపెట్టి ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయించబడతాయని, యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, భూ తగాదాలకు సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, అక్రమ రవాణా, పేకాట కేసులు, లాక్‌డౌన్ కేసులు తదితర వాటిని పరిష్కరించుకోవచ్చని చెప్పారు.

## వ్యక్తికి మూడేళ్లు కఠిన కారాగార శిక్ష

కొత్తగూడెం లీగల్, జూన్ 7 - ప్రభాతవార్త: వ్యక్తికి మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా సెషన్స్ జడ్జి, పోక్సో జడ్జి ఎం.శ్యాంశ్రీ తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి. 2021 ఏప్రిల్ 11న నవభారత్‌కు చెందిన పాపావత్ నీరజ సాయంత్రం 6 గంటలకు తిరిగి ఇంటికి వస్తుండగా తన భర్త, తన పెద్ద కూతురు ఎదురుగా వస్తున్నారని, తన పెద్ద కూతురు ఏడుస్తుండగా ఏం జరిగిందని తెలుసుకోగా వారి ఇంటి దగ్గరలోని గ్రౌండ్‌లో ఆటలాడుతుండగా నవభారత్ ఏరియా వాటర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న గూడురి శేషగిరిరావు వాటర్ ప్లాంట్‌లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసేందుకు ప్రయత్నించడాని పాల్వంచ టౌన్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై రాకేష్ కేసు నమోదు చేసుకొని అప్పటి ఏఎస్పీ కేఆర్‌కే ప్రసాద్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 14 మంది సాక్షుల విచారణ అనంతరం శేషగిరిరావుకు మూడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.21 వేలు జరిమానా విధించారు. ఏపీపీ పీవీడీ లక్ష్మి ప్రాసిక్యూషన్ చేశారు. లైజన్ ఆఫీసర్ హరిగోపాల్, పాల్వంచ టౌన్ కోర్టు హెచ్‌సీ కృష్ణమూర్తి, పీసీ గంగావత్‌లు సహకరించారు.

## యాష్ ట్యాంకర్ ఢీ కొని మహిళ మృతి



పాల్వంచ క్రైం, జూన్ 7 - ప్రభాతవార్త: ఎదురుగా వెళ్తున్న బైక్‌ను యాష్ ట్యాంకర్‌లారీ ఢీ కొట్టిన సంఘటనలో మహిళ అక్కడికక్కడే దుర్మరణం చెందింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మణుగూరు నుంచి కొత్తగూడెం వైపు టీఎస్ 28 ఎఫ్ 9545 నంబర్ గల పల్సర్ బైక్‌పై వెళ్తున్న షేక్ సీమ (23), షేక్ మహమద్ పాషాల బండిని వెనుక వైపు నుంచి అతివేగంగా, అజాగ్రత్తగా వస్తున్న ఒక లారీ యాష్ ట్యాంకర్ ఏపీ 39 టీడీ 2377 గల లారీ డ్రైవర్ బైక్‌ను ఢీ కొట్టాడు. ఆ ధాటికి బండిపై నుంచి ఇద్దరు కిందపడ్డారు. వెనుక కూర్చున్న షేక్ సీమా పై నుంచి వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. బండి నడుపుతున్న షేక్ పాషాకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయంపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## నేటి నుంచి రైళ్లు పునరుద్ధరణ

కొత్తగూడెం టౌన్, జూన్ 7 - ప్రభాతవార్త: భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ నుంచి రద్దు చేసిన రైలు సర్వీసులను గురువారం నుంచి మరలా నడుపుతున్నట్లు రైల్వేశాఖ వెల్లడించిందని కొవ్వూరు రైల్వేలైన్ సాధన కమిటీ అధ్యక్షుడు కొదమసింహం పాండురంగాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. రైళ్లలో ప్రయాణించే ప్రయాణీకులు అందరూ రేపటి నుంచి ప్రయాణం చేయవచ్చని, ఇన్నాళ్లు రైల్వే లైన్ల రిపేరింగ్ ఉన్నందువల్ల ఇక్కడి నుంచి బయల్దేరే రైళ్లను గత 15 రోజుల నుంచి నిలిపివేశారని , పనులు పూర్తైన తర్వాత మరలా వాటిని నడిపిస్తున్నట్లు చెప్పారు.

## ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక సమావేశం

పాల్వంచ, జూన్ 7 - ప్రభాతవార్త:



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో శివాలయ నిర్మాణం కోసం, అమ్మవారి ఉపాలయాలు నవగ్రహాల గుడి నిర్మాణం కోసం, అమ్మవారి మొక్కులు భక్తులు ఇచ్చే స్థలంలో షెడ్డు నిర్మాణం కోసం ఇంకా వివిధ రకాల నిర్మాణ పనుల నిమిత్తం ఈవో రజనీకుమారి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించే



వారికి ఆలయ ధర్మకర్త, వసుంధర జువెలరీ అధినేత సంకా రామారావు, పాల్వంచ చాంబర్‌ఆఫ్ కామర్స్ కన్వీనర్ ప్రకాష్‌కు ఇంకా ఇతర దాతలకు అమ్మవారి సమక్షంలో వేద పండితులచే శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈవో రజనీకుమారి, ఆలయ చైర్మన్ మహిపతి రామలింగం, చింతా నాగరాజు, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, సందుపట్ల శ్రీనివాస్‌రెడినడ, బచ్చు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- త్రీటౌన్ సీఐ అబ్బయ్య**



కొత్తగూడెం క్రైం, జూన్ 7 - ప్రభాతవార్త: కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు ఈ నెల 10వ తేదీన జరిగే నేషనల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, మీకు తెలిసిన వాళ్ల మీద, మీ బంధువుల మీద ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకునేందుకు అవకాశం ఉందని త్రీటౌన్ సీఐ అబ్బయ్య తెలిపారు. రాజీచేసుకునే ఇరు వర్గాలు జూన్ 10న త్రీటౌన్ స్టేషన్‌కు వస్తే వారిని కోర్టులో ప్రవేశపెట్టి ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయించబడతాయని, యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, భూ తగాదాలకు సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, అక్రమ రవాణా, పేకాట కేసులు, లాక్‌డౌన్ కేసులు తదితర వాటిని పరిష్కరించుకోవచ్చని చెప్పారు.

## బీసీ కుల, చేతివృత్తుల వారి ఆర్థిక సహాయం కోసం ధరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**



*కొత్తగూడెం, జూన్ 7 - ప్రభాతవార్త:* తెలంగాణ ప్రభుత్వం బీసీ కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించాలని, కుటుంబంలో ఒకరికి మాత్రమే గ్రాంట్ ఇవ్వబడుతుందని కలెక్టర్ అనుదీప్ అన్నారు. బీసీ కులవృత్తులు చేతి వృత్తులు చేసుకునే వారు ఆన్‌లైన్‌లో ఈ నెల 20వ తేదీలోపు ధరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండాలని, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2 లక్షలు ఉండాలని చెప్పారు. బీసీ కులవృత్తులు, చేతి వృత్తుల ఆర్థిక సహాయం కోసం అర్హత కలిగిన లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో కుల, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఆహార భద్రత కారునడ, పాస్ ఫోటో, బ్యాంకు పాస్‌బుక్ జత చేస్తూ జూన్ 20లోపు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిర, విజయలక్ష్మీ, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సంజీవరావు, ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అనసూర్య, డీడబ్ల్యూవో సబిత పాల్గొన్నారు.

## ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: కలెక్టర్



*కొత్తగూడెం, జూన్ 7 - ప్రభాతవార్త:* ఈ నెల 8వ తేదీన గురవారం జరగనున్న ఊరూరా చెరవులు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. ఉరూరా చెరువుల పండుగ కార్యక్రమం నిర్వహణపై ఆయన బుధవారం ఒక ప్రకటనలో జారీ చేశారు. ప్రతీ గ్రామం, మండలం, జిల్లాస్థాయిలో ఊరూరా చెరువు కార్యక్రమాన్ని జరపాలని, చెరువుకట్టపై కట్ట మైసమ్మ పూజలు చేయాలని, సాయంత్రం 5 గంటలకు చెరువుల పండుగ నిర్వహించాలని అన్నారు. గ్రామం నుంచి డప్పులు, బోనాలు, బతుకమ్మలు, మత్స్యకారుల వలలతో ఊరేగింపుగా బయల్దేరాలని అన్నారు. గ్రామంలోని రైతులు, మత్స్యకారులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు చెరువు కట్టకు చేరుకోవాలని, చెరువు గట్టుపై పండుగ వాతావరణం ప్రతిఫలించేలా ముగ్గులు, తోరణాలతో అందంగా అలంకరించాలన్నారు. కట్ట మైసమ్మ పూజ, చెరువు నీటికి పూజలు చేయాలన్నారు. తదనంతరం సభ, సాంస్కృతిక కార్యక్రమాలు బతుకమ్మ, కోలాటాలు, పాటలు, గోరేటి వెంకన్న రాసిన చెరువోయి.. మా ఊరి చెరువు తదితర చెరువు పాటలు వినిపించాలన్నారు. ప్రజలు చెరువుల్లోకి వెళ్లకుండా రక్షణ చర్యలు పాటించాలన్నారు.

### వివిధ సాగునీటి ప్రాజెక్టులను అమలు చేయడంలో

# నీటిపారుదల శాఖ ముఖ్య భూమిక

**-నగర మేయర్ నీరజ, ఎమ్మెల్సీ తాత మధుసూదన్‌రావు,మున్సిపల్ కమిషనర్ సురభి,సుడా చైర్మన్ విజయ్‌కుమార్**



*ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం నియోజకవర్గ స్థాయి సాగునీటి దినోత్సవం సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల ప్రకాష్ నగర్ బ్రిడ్జి ఆయకట్ట నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, తాత మధుసూదన్‌రావు,



ఎమ్మెల్సీ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ పాల్గొన్నారు. తొలుత జాతీయ గీతాన్ని ఆలపించి, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నగర మేయర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీళ్ల నిధులు నియామకాలు స్వరాష్ట్ర సాధనలో పోరాటం చేసి సాధించుకున్న స్వరాష్ట్రం తెలంగాణ రాష్ట్రం జూన్ 2, 2014న అవతరించింది. బంగారు తెలంగాణగా తీర్చి దిద్దుకునే క్రమంలో నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ లభ్యమవుతున్న నీటి వనరులను ఉపయోగించుకొని వ్యవసాయ రంగం, నీటి పారుదల శాఖ మన లక్ష్యాన్ని సాధించడానికి వివిధ సాగునీటి ప్రాజెక్టులను అమలు చేయడంలో ఈ శాఖ ముఖ్య బ.ూ వి ు క పోషిస్తుంది. కనుక ఖమ్మం నీటి పారుదల శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో కోటి ఎకరాలు మాత్రమే సాగు చేసేవారు, ఇప్పుడు రెండు కోట్లపైన వరి సాగు చేస్తున్నారు. కేసీఆర్ సాధించిన తెలంగాణ విజయ పాదంలో ప్రగతి పథంలోకి ముందుకు దూసుకుపోతూ దేశం మొత్తనికి తెలంగాణ ఒక దిక్సూచిగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గజ్జల లక్ష్మి, త్రీ టౌన్ కార్పొరేటర్స్ ధనాల రాధా, రుద్రగాని, ఉపేందర్, శ్రీదేవి, డోన్ వాన్, సరస్వతి రవి, గజ్జల వెంకన్న, కన్నం ప్రసన్న కృష్ణ, రైతు బంధు కమిటీ అధ్యక్షుడు మందడపు సుధాకర్, సీఈ శంకర్‌నాయక్, అనినియా, ఉదయ్ ప్రతాప్, సాగునీటి పారుదల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పంప్‌హౌస్,సీతమ్మసాగర్ బ్యారేజ్‌లను సందర్శించిన రేగా



*అశ్వాపురం,జూన్07,ప్రభాతవార్త.* రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో సాగునీటి దినోత్సవం నిర్వహించిన సందర్భంగా బీజీకొత్తూరు వద్ద నిర్మాణం పూర్తయిన పంప్‌హౌస్‌ను ప్రభుత్వవిప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఇరిగేషన్ అధికారులతో కలసి సందర్శించారు. అనంతరం అమ్మగారిపల్లి పంచాయతీలోని కుమ్మరిగూడెం వద్ద నిర్మిస్తున్న సీతమ్మసాగర్ బహుళార్ధసాదక ప్రాజెక్టు నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులతో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భద్రాద్రి వైద్యశాలకు ముస్కాన్ గుర్తింపు రావడం పట్ల కలెక్టర్ హర్షం

*కొత్తగూడెం, జూన్ 7 - ప్రభాతవార్త:*



భద్రాద్రి వైద్యశాలకు ముస్కాన్ గుర్తింపు రావడం పట్ల కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఐడీవోసీలోని తన ఛాంబర్‌లో భద్రాచలం వైద్యశ్యాలకు ముస్కాన్ గుర్తింపు, 14వ తేదీన వైద్య ఆరోగ్య దినోత్సవం నిర్వహణ తదితర అంశాలపై వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతీయ స్థాయిలో మన సేవలకు గుర్తింపు రావడం పట్ల అభినందనీయమని అన్నారు. నిరుపేదలు అధికంగా నివసించే గిరిజన ప్రాంత ప్రజలకు ఎనలేని వైద్య సేవలు అందిస్తున్నారని, వైద్య సేవల్లో నాణ్యతను గుర్తించిన కేంద్ర, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ముస్కాన్ ప్రకటించినట్లు చెప్పారు. ఈ నెల 14న జరిగే వైద్య ఆరోగ్య దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్‌రావు, కొత్తగూడెం ఏరియా ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ కుమారస్వామి, డీఎంహెచ్‌వో శిరీష, సమన్వయ అధికారి రవిబాబు, భద్రాచలం ఏరియా ఆస్పత్రి పర్యవేక్షకులు రామకృష్ణ పాల్గొన్నారు.

## మృతునికి నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్ నరసింహారావు

*ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :*



ఖమ్మం నగరం లోని 25వ డివిజన్ అద్దంకి వారి వీధి నివాసి అయిన కూతు రు వీరారా వు అనారోగ్యంతో బాధ పడుతూ మంగళవారం మరణించడం పట్ల డివిజన్ మాజీ కార్పొరేటర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డేబోయిన నరసింహారావు వారి నివాసానికి వెళ్లి 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వారి భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబానికి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పుర్ణ, ఎన్.రాధ, కృష్ణ, ఆర్.కృష్ణ, ఎం. నాగభూషణం, మైనార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కే.కాజా, ఎండి.జాని, డివిజన్ ప్రముఖులు వి.నమాశివయా తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**-జర్నలిస్టుల కంటి వెలుగు శిబిరంలో జడ్పీ చైర్మన్**

**-అభివృద్ధి సంక్షేమం ఘనత కేటీఆర్‌దే: ఎమ్మెల్సీ తాతా మధు**

**-టీయూడబ్ల్యూజే(ఐజేయు)తోనే జర్నలిస్టుల సంక్షేమం: కే.రామనారాయణ**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) ఖమ్మం నగర కమిటీ, ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సౌజన్యంతో బుధవారం ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బి.మాలతి, టీయూడబ్ల్యూజే(ఐజేయు) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రామనారాయణ ప్రారంభించారు. కంటి వెలుగు శిబిరాన్ని, కంటి పరీక్షలను వారు ప్రారంభించి రీడింగ్, సైట్ కంటి అద్దాలు కొన్నింటిని అప్పటికప్పుడే అందజేశారు. జర్నలిస్టు యూనియన్ ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైస పాపారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేకంగా నిధిని కేటాయించడంతోపాటలు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందించేందుకు కృసి చేస్తున్నారని పేర్కొన్నారు. కంటి వెలుగు పథకం ద్వారా రాష్ట్రంలో లక్షలాది మందికి ఉచితంగా కంటి అద్దాలు అందిస్తూ చూపును ప్రసాదిస్తున్నారని లింగాల కమల్‌రాజు అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ఘనత సీఎం కేసీఆర్ దేనని అన్నారు. జర్నలిస్టులతోపాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, పదేళ్లలో ఎన్నో అద్భుత విజయాలు సాధించారిన పేర్కొన్నారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సారధ్యంలో త్వరలో ఖమ్మంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కళ సాకారం కానుందని పేర్కొన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి అండగా ఉండాలని పేర్కొన్నారు.

**-టీయూడబ్ల్యూజే(ఐజేయు)తోనే జర్నలిస్టుల సంక్షేమం: కే.రామనారాయణ**

టీయూడబ్ల్యూజే(ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్‌తోనే జర్నలిస్టుల సంక్షేమం ముడిపడి ఉందని రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రామనారాయణ పేర్కొన్నారు. కంటి వెలుగు శిబిరంలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించారు. మరిన్ని పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. జర్నలిస్టులకు యుద్ధ ప్రాతిపదికన ఇండ్ల స్థలాలు అందించాలని డిమాండ్ చేశారు. 70 ఏళ్లుగా జర్నలిస్టుల అభివృద్ధి సంక్షేమం కోసం ఐజేయు కృషి చేస్తుందని, ప్రభుత్వాలు, పాలకులు మారినా ఎవరు అధికారంలో ఉన్నా జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా యూనియన్ పనిచేస్తుందని, అక్రిడేషన్ కార్డుల నుండి ఇళ్ల స్థలాల వరకు ఎన్నో సాధించిన ఘన చరిత్ర యూనియన్‌కు ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టుల కోసం కంటి వెలుగు శిబిరాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు, పాల్గొన్న ప్రజాప్రతినిధులకు, యూనియన్ నాయకులకు, జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.

**-94 మందికి కంటి పరీక్షలు:**

ఉదయం నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన శిబిరంలో మొత్తం 94 మంది పరీక్షలు చేసుకుని కంటి అద్దాలు పొందారు. విజయవంతంగా సాగిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టరన బి.మలాతి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ రాంబాబు, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వర్లు, జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ గోగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, ఖమ్మం నగర కమిటీ కార్యదర్శి, అక్రిడేషన్ కమిటీ మెంబర్ చెరుకుపల్లి శ్రీనివాస్, ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యదర్శి కూరాకుల గోపి, కోశాధికారి నామ పురుషోత్తం, ఖమ్మం నగర కమిటీ కోశాధికారి రాయల బసవేశ్వరరావు, జిల్లా నాయకులు యేగినాటి మాధవరావు, ఎండి.మొయినుద్దీన్, జనార్ధనచారి, ఏలూరి వేణుగోపాల్, సందీప్, కొమ్మినేని ప్రసాదరావు, కళ్యాణ్ చక్రవర్తి, పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియ ప్రతినిధులు, జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర, జిల్లా, నాయకులు, పలువురు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కంటి వెలుగు శిబిరంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ నిత్య, ఆప్తమెట్రిస్ట్ డాక్టర్ లోహిత, పారామెట్రిక్ ఆప్తాలమిక్ ఆఫీసర్‌లు డాక్టర్ ప్రవీణ్, వీణ, వైద్య సిబ్బంది, ఆశ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-నేడు కొనసాగనున్న కంటి వెలుగు శిబిరం:**

జర్నలిస్టులు, జర్నలిస్టుల కుటుంబాల కోసం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరం ఖమ్మం జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో ఈనెల 8న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని టీడబ్ల్యూజేఐ (ఐజేయు) ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైస పాపారావు, ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ తెలిపారు. జర్నలిస్టులు, జర్నలిస్టుల కుటుంబాల వారు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు విధిగా ఆధార్ కార్డుతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు.

# కాపు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ నామా

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 7 - ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అత్త, టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ తల్లి హైమావతి మృతికి ఎంపీ నామా నాగేశ్వరరావు నివాళులర్పించారు. వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, మండల అధ్యక్షులు ఉన్నారు.






## మహిళల చిన్నారులపై అత్యాచారలను అరికట్టాలి: పీడీఎస్‌యు, పీఓడబ్ల్యూ

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



పడిఎస్‌యు పీఓడబ్ల్యూ విద్యార్థి మహిళా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం లెనిన్ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్, పిఓడబ్ల్యూ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి జానకి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏరడ్పి పది సంవత్సరాలు కావస్తున్న మహిళలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. కానీ కేసీఆర్ ప్రభుత్వం ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితి నేడు కనపడతా ఉంది. దీనికి నిదర్శనమే మహబూబాబాద్ జిల్లా నివాసితులు, ఖమ్మం జిల్లాలోని ఎదులపురం పెట్రోల్ బంక్ పక్కన నివాసం ఉంటున్న చిన్నారిపై 20 ఏళ్ల యువకుడు అత్యాచారం చేయడం జరిగింది. హంతకులను కఠినంగా శిక్షించాలని వారు అన్నారు. కానీ ఫోకస్ చట్టం షీ టీములు కొత్త కొత్త చట్టాలు తీసుకొస్తున్నారు. కానీ మహిళలకు రక్షణ లేకపోయే. మరోపక్క బంగారు తెలంగాణ అంటూ మహిళలపై చిన్నారులపై ముసలావులపై అత్చాచారాలు జరుగుతేనే ఉన్నాయి. ఈ ప్రభుత్వాలు ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా నిరీకుశంగా మహిళలపై బీజేపీ ఎంపి ఒక ప్రజా ప్రతినిధి హరి భూషన్ సింగ్ లయంగా వేధించడం కానీ ఇంతవరకు ఆ ప్రభుత్వం ఏమి పట్టించుకోకుండా అతని కేసు నుంచి బయట పడేయాలని నరేంద్ర మోడీ, అమిత్ షా ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడున్న పోలీస్ యంత్రాంగం అతన్ని తప్పించాలని ప్రయత్నం చేస్తున్నారు. అతన్ని కఠినంగా శిక్షించి ఉరిశిక్ష వేయాలని, మహిళలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాగర్, ఆర్కె రవికుమార్, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.






## తెలుగుదేశం ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

*కరకగూడెం,భాతవార్త:*



తెలుగుదేశంపార్టీ కరకగూడెం మండల అద్యక్షులు, సిరిశెట్టి కమలార్, పినపాక నియోజకవర్గ నాయకులు చందా మధు ఆద్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..ఈ నెల 11వ తేదీన ఆదివారం కరకగూడెం మండల రాళ్లవాగు పెద్దమ్మతల్లి సన్నిధిలో తెలుగుదేశంపార్టీ పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాల తెలుగుదేశంపార్టీ కుటుంభ సభ్యుల ఆత్మీయసమ్మేళనం జరుగనుందని ఈ సమ్మేళనానికి తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

## ఓటరు జాబీతా నుండి తొలగింపు ప్రక్రియ పరిశీలన

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7:*



మణుగూరు తహసీల్థార్ కార్యాలయంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల జాబితా నుండి తొలగించిన పేర్లను బుధవారం ఎలక్ట్రోల్ అధికారులు పరిశీలించారు. అనంతరం మణుగూరు తహసీల్థార్ కె.నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంబంధిత బీఎల్‌వోలు, సూపర్‌వైజర్ల సమావేశం నిర్వహించారు. ఎన్నికల ఓటరు జాబితా నుండి తొలగింపు ప్రక్రియ పకడ్బందీగా జరగాలని, తొలగించిన పేర్లను మరోమారు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఓటరు జాబితాలో ఒకేరకమైన ఫొటోలు, ఒకే ఓటర్ వేర్వేరు చోట నమోదై ఉంటే, ఒకటి కంటే ఎక్కువ కలిగి ఉన్న, మరణించిన ఓటర్, స్థానికంగా లేకుండా ఇతర ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకన్న ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించినట్లయితే తొలగించిన పేర్లను పున:పరిశీలించాలని సూచించారు. ఓటరు పేరు తొలగింపులో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, మరణించిన ఓటరు పేరు తొలగించడానికి మరణ ధృవీకరణ పత్రం ఫారం-7ను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. తహసీల్థార్ పుల్లయ్య, డీటీలు సంపత్, ముక్రం, ఆర్ఐలు శ్రీనివాస్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## విషజ్వరాల కట్టడికి

### మండలంలో ప్రత్యేక వైద్య శిబిరాలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల పరిధిలోని కొత్తగూడెం ,కరకగూడెం ఎస్సీ కాలనీలో విషజ్వరాలు ప్రబలండంతో అప్రమత్తమైన మండల వైద్యఆరోగ్యశాఖ అక్కడ వైద్య శిబిరాలను ఏర్పాటు చేసింది.ఇంటింటికి లార్వా,జ్వర సర్వే, రక్తపరీక్షలు, క్రిమి సంహారక మందుల పిచికారీ,బ్లీచింగ్ వైధ్య పరీక్షలు చేసి.ప్రజలకు అవగాహన కల్పించామని ప్రత్యేక వైద్యుల బృంధం తెలిపింది. డిప్యూటీ డిఎమ్‌హెచ్‌వో డా.రాజ్‌కుమార్, వెడికల్‌కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.మోకాళ్ల వెంటేశ్వర్లు, స్థానిక వైద్యులు కారంమధు,లిగ్యానాయక్,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల సమస్యలను పరిష్కరించాలని తహసిల్దార్‌కు వినతి

*చర్ల ప్రభాతవార్త:*



వలస ఆదివాసీ గ్రామాలను రెవెన్యూ గ్రామాల సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్‌కార్యాలయం ముందు సీపీఐ(ఎంఎల్) ప్రజాపంధా పార్టీ చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కొండా చరణన మాట్లాడుతూ.. వలస ఆదివాసీ గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా ప్రకటించాలని, వలస ఆదివాసీల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, కాస్టు, ఇన్కమ్, ఇంటిపన్ను, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు వంటి సర్టిఫికెట్స్ ఇవ్వాలని, అంతర్గత రోడ్లు నిర్మించాలని, త్రీ ఫేస్ కరెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఖణితి భాను ప్రకాష్, గ్రామస్థులు గుండి రమేష్, మాడవి గంగయ్య, పూజ్జయ్య, దేవయ్య, కొవ్వాసి భీమా సోడి దేవ, మాడవి ఉంగ, కొసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రేగా

*కరకగూడెం,ప్రభాతవార్త:*



ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు,మణుగురు పట్టణానిక చెందిన సామజిక కార్యకర్త నవీన్ బాబు,ఇటీవల మృతి చెందిన కుటుంబాలను బుధవారం పరామర్శించారు.కరకగూడెం మండలానికి చెందిన మలిపెద్ది సద్యం,మలిపెద్ది శివకీర్తన జ్వరాలతో మరణించగా ఎమ్మెల్యే కరకగూడెం చేరుకొని వారి కుటుబాలను పరామర్శించి వారి మరణాలకు గల కారనాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం వారికి ఆర్ధిక సాయం అందజేశారు.

## 11న ప్రజాగర్జన సభ జయప్రదం చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 7:*

ఈ నెల 11న కొత్తగూడెంలో జరిగే ప్రజాపోరు గర్జన సభ జయప్రదం చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు మున్సిపాలిటీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, గిరిజన సామైఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందె కుటుంబరావులు మణుగూరు, చిన్నరావిగూడెం, గాంధీబొమ్మసెంటర్, విఠల్‌రావునగర్, బాపనకుంట తదితర ప్రాంతాల్లో ప్రజా గర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రచార పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎస్వీ నాయుడు, ధశరథ, బిక్షం, వెంకటరెడ్డి, రాములు, తదితరులు పాల్గొన్నారు.



## మంగువాయిబాడువ పాఠశాల ఆద్వర్యంలో బడిబాట

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్‌బడిబాట కార్యక్రమంలో భాగంగా భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు ఆదేశాల మేరకు మంగువాయిబాడువా బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం సోయం వీరాకుమారి ఆద్వర్యంలో బుధవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. దానవాయిపేట గ్రామంలో విద్యార్థులతో కలిసి పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మభాయ్, ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో పిల్లలను చేర్పించండి అని ఉచితంగా విద్య, వసతి, యూనిఫాం, పుస్తకాలు ప్రభుత్వం అందించనుందని ర్యాలీలో ప్రజలను ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## I ఆఫ్ 70ను పటిష్టంగా అమలు చేయాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలకు వ్యతిరేకంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు, క్రయ విక్రయాలు జరగకుండా 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో ఏజెన్సీ చట్టాలు అమలు చేయాలంటూ తహసిల్దార్ మణీధర్‌కు బుధవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతంలోని చట్టాలకు విరుద్ధంగా మంజూరు చేసిన పట్టాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం కుర్సం రవి, కల్లూరి కిరణ్‌కుమార్, మడకం రవి, తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా దేవాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో బుధవారం సాయంత్రం అశ్వాపురం సంగీత కచేరి వారిచే ఘనంగా కచేరీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం శ్రీస్వామి వారి దేవస్థానంలో వివిధ పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం నందు భక్తుల నుండి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి సలహాలు, సూచనలు తీసుకోవడం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, వేదపండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తొమ్మిదేళ్లలో తాగు, సాగు నీటి కల్పనకు కృషి

## - మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్దరణ- సాగునీటి దినోత్సవ సభలో ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లెందు, ప్రభాతవార్త : తొమ్మిదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో తాగు, సాగునీటి కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా శ్రమించిందని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందు పట్టణంలోని ఇల్లెందులపాడు చెరువుకట్ట వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం సాగునీటి దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిషన్ కాకతీయతో చెరువులన్నీ పునరుద్దరించారని వివరించారు. దీనితో రాష్ట్రంలో చేపల ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగిందని కొనియాడారు. రాష్ట్రం



ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయి పదో ఏట అడుగుపెట్టిందని తెలిపారు. తొమ్మిదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఆనాడు ఉద్యమ నేతగా ఉండి సాధించిన రాష్ట్రంలో తొమ్మిదేళ్ల కాలంలో జరిగిన ప్రగతిని ప్రజలకు తెలియజేస్తున్నారని అన్నారు. ఊరూరా పండుగ వాతావరణంలో ఈ ప్రగతి ఉత్సవాలు జరుగుతున్నాయని కొనియాడారు. రైతుల కోసం ఏర్పాటు చేసిన రైతువేదికల వద్ద రైతు దినోత్సవం, పోలీసు శాఖ సాధించిన ప్రగతిని, విద్యుత్తు, పారిశ్రామికంగా సాధించిన ప్రగతి, నేడు సాగునీటి దినోత్సవంతో పాటు గురువారం చెరువుల వద్ద కూడా పండుగను నిర్వహించనున్నామని తెలిపారు. ఈనెల 22 వరకు ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మన జీవన విధానంలో ప్రతి రోజూ కూడా నీటితో ముడిపడి ఉందని, ఈరోజు మనం తినే తిండి గింజలు కూడా నీటి ద్వారానే పండుతున్నాయని, నీరు లేకపోతే మన జీవనమే



లేదన్నారు. భగవంతుడు ఇస్తున్న నీరు వర్షాధారితనంగా పడి ఎవరికి ఉపయోగపడకుండా సముద్ర గర్భంలో కలిసిపోతున్నాయని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డాక మొదటగా ముఖ్యమంత్రి ఆలోచనతో నీటిబొట్టుని సద్వినియోగం చేసుకోవాలి అనేసి దాదాపుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 46,500 చెరువుల్ని పూడిక తీత చేయించారని వివరించారు. నేడు వ్యవసాయ సాగు నీరంతా సక్రమంగా నడవాలి అంటే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే చెరువులన్నిటి మీద యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలని అన్నారు. నియోజకవర్గంలో ఇల్లెందు, బయ్యారం గార్ల, కామేపల్లి, టేకులపల్లి మండలాల్లో 17 చెక్‌డ్యాములను రూ.44.99 కోట్లతో నిర్మించామని, 3366 ఎకరాలకు సాగునీరందిస్తుందని వివరించారు. అధనంగా 18 రైతు సోదరులకు చెక్‌డ్యామ్‌లు నిర్మాణమునకు రూ.63.21 కోట్లతో 3,381 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా నియోజకవర్గంలో 333 చెరువులు పూడిక తీయగా, రూ.65.53 కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు. దీనితో 3015.92 ఎమ్‌సిఎఫ్‌టీలకు పెరిగిందన్నారు. 35,435 ఎకరాల సాగు అవుతుందన్నారు. రైతుబంధు ద్వారా 50 వేల మందికి రూ.600 కోట్లు ఇచ్చారని, రైతుబీమా దావ్రా 820 మందికి రూ.41 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. 80 లక్షల చేపపిల్లల పంపిణీ చేశారని వివరించారు. సీతారామ ప్రాజెక్టు సర్వే పూర్తి చేసుకుని ప్రస్తుతం పనుల కోసం రూ.3320 కోట్లు మంజూరీ చేశారని ప్రాజెక్టు వలన ఇల్లెందు లోని అన్ని మండలాలకు నీటి కొరత లేకుండా పోతుందని తెలిపారు. అనంతరం ఇల్లెందులపాడు చెరువు కట్టపై నూతనంగా నిర్మించిన విద్యుత్తు దీపాలను ఎమ్మెల్యే హరిప్రియ ప్రారంభించారు. కార్యక్రమంలో



మహబూబాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ ఆంగోత్ బింధు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, ఇరిగేషన్ అధికారులు రాథోడ్, కృష్ణ, రవికుమార్, వంశీ, శ్యామ్, మున్సిపల్ కమీషనర్ అంకుషావలి, తహసిల్దార్ కృష్ణవేణి, జెడ్పీటీసీ ఉమాదేవి, వైఎస్ఎంపీపీ ప్రమోద్‌కుమార్, పులిగండ్ల మాధవరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ బ్రీజ్ భూషణ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని ఆందోళన

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : మహిళా మల్లయోధులను లైంగికంగా వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రీజ్ భూషణ్ చరణ్‌సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దేశెట్టి సాయిరెడ్డి, ఇందూరి సాగర్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, పీవోడబ్ల్యూ నాయకురాలు చింత రజిత, పీడీఎస్ నాయకుడు రాజేష్‌లు డిమాండ్ చేశారు. దేశానికి కీర్తి ప్రతిష్టలను తెచ్చిపెట్టే



రెజ్లింగ్ మహిళలపై ఉత్తరప్రదేశ్ ఎంపీ సమైక్య అధ్యక్షుడైన బ్రీజ్‌భూషన్ దేశం సిగ్గుపడే విధంగా వేధించడం దేశ ప్రతిష్టను నవ్వుల పాలు చేశారని విమర్శించారు. వెంటనే అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపాలని డిమాండ్ చేశారు. నోటికి నల్లగుడ్డలను కట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకుడు చింత నరసింహారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. నాయకులు కోలా లక్ష్మినారాయణ, పర్శిక రవి, తిరుపతి, సామ పాపన్న, కె.సైదులు, కల్తి కోటమ్మ, కూరపాటి పద్మ, సైదయ్య, మండల వెంకన్న, రాసాల లింగం, వాంకుడోత్ మోతీలాల్, కె.రవి, మూడు మాలు, బి.మంగ్యా, ఎల్.చిన్నస్వామి, టి.లాలు తదితరులు పాల్గొన్నారు.

## సేవల్లో అగ్రగామి వాసవి క్లబ్

నేరేడుచర్లటౌన్ జూన్ 7 ప్రభాతవార్త

సేవా కార ్యక్రమాలలో వాసవి వనితాక్లబ్‌లు అగ్రగామిగా నిలిచాయని వాసవి క్లబ్ డి స్ట్రిక్ట్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి అన్నారు. ఆయన బుధవారం నేరేడుచర్ల వాసవి, వనితాక్లబ్‌లు చేపట్టిన సేవా కార్యక్రమాలను పరిశీలించి శివాలయంలో రామరక్షణ కంకణాలను పంపిణీ చేసి వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారి రాచకొండ విజయ లక్ష్మి గొడుగును వీధివ్యాపారికి అందజేసి మాట్లాడుతూ జిల్లాలో నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్‌లు చేస్తున్న సేవా కార్యక్రమాలు అగ్రస్థానంలో నిలిచాయ న్నారు. ప్రస్తుత వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం మంచినీరు, మజ్జిగ అందజేయడం అభినందనీయమన్నారు. వాస విక్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ గుండా రమేష్ ఆధ్వర్యంలో నల్లగొం డ తులసీనగర్ భక్తాంజనేయస్వామి దేవాలయంలో స్వామివారి పాదాల చెంత పూజలు నిర్వహించి తెచ్చిన పంచలోహ రామరక్షణ కంకణాలను శ్రీరామనామ జపంచేస్తున్న రామ భక్తులకు పంపిణీచేశారు. ఈ కార్య క్రమం లో బండారు వెంకటేశ్వర్లు, జ్యోతి, నూనె కిశోర్‌కు మార్, కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, పొలిశెట్టి సంధ్య, భాగ్యలక్ష్మి, పొలిశెట్టి అశోక్,

## నేడు కోదండ రామాలయ నిర్మాణ పనులకు శంకుస్థాప

నేరేడుచర్లటౌన్ జూన్ 7 ప్రభాతవార్త

నేరేడుచర్ల నూతనంగా సుమారు రూ.2 కోట్లతో నిర్మించనున్న కోదండ రామాలయ నిర్మాణానికి ఈనెల 8న శంకుస్థాపన చేయనున్నట్లు ఆలయ నిర్మాణ కమిటి బుధ వారం తెలిపారు. గురువారం ఉదయం 7.44 ని.లకు వేదపండితుల చేత శంకుస్థాపన చేయనున్నట్లు అధిక సంఖ్యలో భక్తులు పాలొ ్గని విజయవంతం చేయాలని కోరారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి పార్ల మెంట్ సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్ ్తమ్‌కుమార్‌రెడ్డి, హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డిలు హాజరుకానున్నారు.

## చెరువుల పండుగలో ప్రజలంతా పాల్గొనాలి

మేళ్ళచెరువు జూన్ 7 ప్రభాతవార్త

8వ తేది గురువారం మేళ్ళచెరువు, రామాపురం, కందిబండ, హేమ్లాతండాల చెరువుల వద్ద చెరువుల పండగ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని, చెరువు కట్టల మీద అమ్మవారికి పూజలు, గంగమ్మ తల్లికి పూజలు, భోజన కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలంతా పాలొ ్గని చెరువులపండుగను విజయవంతం చేయాలని ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సే న్‌కోరారు.




## రేషన్‌కార్డులు ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వం

మహబూబాబాద్ రూరల్, జూన్7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్టంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్‌కార్డులు ఇవ్వలేని అసమర్ధ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ప్రజాపంథ మండల సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. బుధవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 9సంవత్సరాలు కావోస్తున్నా ఇప్పటివరకు డబుల్‌బెడ్‌రూంతోపాటు ఇంటికో ఉద్యోగం అంటూ ఇచ్చిన హామీలను అమలుచేయలేదన్నారు. టిఎస్‌పిఎస్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలకు లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్నారని ఆరోపించారు. రైతు రుణమాఫి చేయకపోవడం బాధాకరం అని పెర్కొన్నారు. రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల పేరిట వేడుకలు జరుపుకునే నైతిక అర్హత కేసీఆర్ ప్రభుత్వానికి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుపాకుల వెంకన్న, ఆటకుంట్ల కొమురయ్య, సైదులు, పెంటయ్య, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం

మహబూబాబాద్ రూరల్, జూన్7, ప్రభాతవార్త

పార్టీకి ఆహర్నిశలు కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ ఇంచార్జ్



డాక్టర్ మురళీనాయక్‌తో కలసి మండలంలోని అయెధ్య గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పులుగుజ్జు నరేష్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నరేష్ మృతితో మంచి కార్యకర్తను కొల్పొయినట్లైందని ఇది కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. అతని కుటుంబానికి అన్నివిదాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారి వెంట నాయకులు కాంగ్రెస్‌గ్రామ పార్టీ అధ్యక్షుడు జినుక రవీందర్, మండల యూత్ అధ్యక్షుడు గిద్దల సురేష్, వార్డుసభ్యుడు హెచ్.ఉప్పలయ్య, గిద్ద రమేష్, టైలర్ వెంకన్న, గాంధీ, కృష్ణ, శ్రీనివాస్, రమేష్, సాయిచందర్, రాకేష్, యాకయ్య, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బొడ్రాయి ఉత్సవం

కురవి, జూన్7, ప్రభాతవార్త

కురవిలో బొడ్రాయికి బుధవారం గ్రామంలోని మహిళలు, ఆడపడుచు లు అందరు విగ్రహాలకు జలాదివాసం నిర్వహించారు. యాదవుల



సంఘం ఆధ్వర్యంలో గంగమ్మతల్లికి, బొడ్రాయి ప్రతిష్ట స్థలంలో విగ్రహాలకు జలాదివాసం నిర్వహించారు. అగ్నిగుండాల వద్ద తాటిపాముల నర్సింహమూర్తి ఆధ్వర్యంలో చండి హోమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం విగ్రహాలకు ధాన్యాదివాసం, చుప్పతివాసం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని ఆడపడులందరు తమకు తొచిన విధంగా నవధాన్యాలు, వెండి, పగడం సమర్పించారు. సర్పంచ్ నూతక్కి నర్సింహరావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్ పాల్గొన్నారు. రేపు ఉదయం 9గంటల నుండి 10.30గంటల వరకు బొడ్రాయి ప్రతిష్ట నిర్వహించనున్నందున అష్టదిగ్భందం నిర్వహిస్తున్నట్లు భక్తులు, ప్రజలు సహకరించాలని నిర్వహకులు బుక్కస్వాతివీరన్న తెలిపారు.

## సదాచార్ ట్రస్టు ఆధ్వర్యంలో పుస్తెలు, మెట్టెలు అందజేత

సూర్యాపేట టౌన్, జూన్ 7 (ప్రభాతవార్త)

భావితరాలకు సనాతన ధర్మాన్ని తెలియజేయడంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవడమే లక్ష్యంగా సదాచార్ ట్రస్టు పనిచేస్తుందని ట్రస్టు కన్వీనర్ ఈగ దయాకర్ గుప్తా తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో గల సదాచార్ ట్రస్టు సేవా మందిరంలో ఆర్థికంగా వెనుకబడిన కూరగాయల వ్యాపారం చేస్తున్న బత్తుల వరలక్ష్మి కూతురు పావని వివాహం నిమిత్తం దాతలు మిర్యాల శివకుమార్, కవితల ఆర్థిక సహకారంతో మంగళసూత్రం, మెట్టెలు అందజేసి మాట్లాడారు. శ్రీ వామనాశ్రమ మహా స్వామిజి ఆశీర్వాదంతో ట్రస్టు అధ్యక్షులు సాయి ఈశ్వర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో తెలంగాణలో దాతల సహకారంతో ఇప్పటి వరకు 82 మంది వివాహం చేసుకుంటున్న వధువులకు పుస్తెలు, మెట్టెలు అందజేశామని తెలిపారు. సూర్యాపేట జిల్లాలోనే 49 మంది వధువులకు పుస్తె, మెట్టెలతో పాటు నూతన వస్త్రాలు అందజేసినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన హిందూ మతంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన వివాహం చేసుకునే వారు పెళ్లి పత్రిక, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో తమ కార్యాలయంలో సంప్రదించినట్లయితే పుస్తెలు, మెట్టెలు అందజేయనున్నట్లు తెలిపారు. ఎవరైనా దాతలు పుస్తెలు, మెట్టెలు ఇవ్వదల్చుకున్నట్లయితే సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సదాచార్ ట్రస్టు సభ్యులు ఈగ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వండర్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో లక్ష జనహారతి కార్యక్రమానికి చోటు

సూర్యాపేట టౌన్, జూన్ 7 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవాల్లో భాగంగా బుధవారం సాగు నీటి దినోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కాళేశ్వరం జలాలకు లక్ష జనహారతి కార్యక్రమం వండర్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకుంది. మంగళవారం సాయంత్రం నుండి బుధవారం మధ్యాహ్నం 12 గంటల వరకు ఏడు మండలాల్లో నిర్వాహకులు నరేందర్‌గౌడ్, గంగాధర్‌లు పర్యటించారు. లక్ష మంది జనంతో కాళేశ్వరం జలానికి లక్ష జన హారతి అనుకున్నప్పటికీ కార్యక్రమంలో 1,16,142 మంది పాల్గొన్నట్లు నిర్వాహకులు నిర్ధారించారు. అందులో 65,042 మంది మహిళలు కాగా 51,100 మంది పురుషులు ఉన్నారని తెలిపారు. మండలాల వారీగా సూర్యాపేట మండలం నుండి 8625 మంది పురుషులు, 11256 మంది స్త్రీలు, చివ్వెంల మండల నుండి 9785 మంది పురుషులు, 10,454 మంది మహిళలు, పెన్‌పహాడ్ మండలం నుండి 8125 మంది పురుషులు, 11,935 మంది మహిళలు, ఆత్మకూరు(ఎస్) మండలం నుండి 9521 మంది పురుషులు, 10156 మంది స్త్రీలు, జాజిరెడ్డిగూడెం మండలం నుండి 8152 మంది పురుషులు, 9985 మంది స్త్రీలు పాల్గొన్నట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం నిర్వాహకులు నరేందర్‌గౌడ్, గంగాధర్‌లు వేదిక మీద మంత్రి జగదీష్‌రెడ్డిని ఘనంగా సన్మానించి మెడల్‌తో పాటు మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌తో పాటు కార్యక్రమాన్ని ఆసాంతం పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్‌లను నిర్వాహకులు సత్కరించారు.

## బిజెపి బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

సూర్యాపేట రూరల్, జూన్ 7 (ప్రభాతవార్త)

భారత కీర్తి ప్రతిష్టలను పెంచి ప్రపంచ స్థాయిలో ఎన్నో పతకాలు సాధించిన మహిళా రెజ్లర్లపై లైగింక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్‌ను వెంటనే అరెస్టు చేసి విచారణ జరపాలని కోరుతూ బుధవారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత వ్యవసాయ మార్కెట్ కార్యాలయం సమీపంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బిజెపి పాలించే రాష్ట్రాల్లో మహిళలకు కనీస హక్కులు లేవన్నారు. కుస్తీ పోటీల్లో పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన రెజ్లర్లకు బిజెపి బ్రిజ్‌భూషణ్ చరణ్ సింగ్ శారీరకంగా, మానసికంగా లొంగదీసుకుని కాదన్న వారిని వేధించడం మొదలు పెట్టిన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోకపోవడం, ఎంపిని కాపాడే ప్రయత్నం చేయడం మనువాద పోకడ తప్ప మరొకటి కాదన్నారు. నెలల తరబడి ఢిల్లీలో దీక్షలు చేస్తున్న మహిళా రెజ్లర్లను బెదిరించడం, బ్లాక్‌మెయిల్ చేయడం దుర్మార్గమన్నారు. రోజుకొక మాట చెప్పుకుంటూ తప్పించుకు తిరుగుతున్న బిజెపి ఎంపిని తక్షణమే అరెస్టు చేయాలన్నారు. మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలని నెమ్మాది కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం. రాంబాబు, శీలం శ్రీనివాస్, రాధాకృష్ణ, శంకర్, లింగయ్య, రన్‌మియా, వెంకన్న, నారాయణ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ రైతు సదస్సును జయప్రదం చేయాలి



దమ్మపేట, జూన్ 7 (ప్రభాతవార్త):

ఈనెల 13న అశ్వారావుపేటలో జరుగు రాష్ట్ర పామాయిల్ రైతు సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కొక్కెరపాటి పుల్లయ్య పిలుపునిచ్చారు. బుధవారం దమ్మపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో రాష్ట్రంలోని పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై చర్చలు జరుగుతాయని అన్నారు.

**నాచారంలో కోమటి వెంకయ్య 11వ వర్ధంతి:**

మండలంలోని నాచారం గ్రామంలో సిపిఎం పార్టీ నాయకులు కోమటి వెంకయ్య 11వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. స్మారకస్థూపం వద్ద పార్టీ జెండాను యండ్రాతి అప్పారావు ఎగురవేశారు. మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డ లక్ష్మినారాయణ, పిల్లి నాయుడు, సూర్యనారాయణ, కుటుంబరావు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో వగ్గెల పూజ

అశ్వారావుపేట రూరల్, జూన్ 7 (ప్రభాతవార్త):



మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ పాల్గొని ఇంటింటి ప్రచారం బుధవారం నిర్వహించారు. ఈ నేపధ్యంలో కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలకు తెలియజేశారు. యువతకు రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటేషన్ వివరాలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 10 సంవత్సరాల బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాల వలన అటు దేశం ఇటు రాష్ట్రం 60 ఏళ్ళు వెనక్కి వెళ్ళిపోయాయన్నారు. కావున రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూసి పాండురంగ, కృష్ణ, మల్లేష్, మహేష్ పాల్గొన్నారు.

## చెరువుల పండుగ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపిడివో



కామేపల్లి, జూన్ 7 (ప్రభాతవార్త):

మండల వ్యాప్తంగా గురువారం సాయంత్రం 5గంటల నుండి ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించనున్న ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమం విజయవంతం కొరకు చేస్తున్న ఏర్పాట్లను ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. పొన్నేకల్లు చెరువును క్షేత్రస్థాయిలో సందర్శించి పండుగ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. రైతులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, మత్స్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన్న

కామేపల్లి, జూన్ 7 (ప్రభాతవార్త):



దశాబ్ది ఉత్సవాల్లో హరిజన వాడ అంగన్వాడీ కేంద్రం, జోగ్గూడెం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అన్నప్రాసన్న వేడుకలను బుధవారం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ పిల్లల ఎదుగుదల, ఆరోగ్య అభివృద్ధి, గర్భిణీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పిడమర్తి ఉపేంద్రమ్మ, ఆదిలక్ష్మి, జోగ్గూడెం ఉప సర్పంచ్ జర్పల చిన్ని పాల్గొన్నారు.




## అర్హులందరికి పోడు భూముల హక్కు పత్రాలు ఇవ్వాలి



దమ్మపేట, జూన్ 7 (ప్రభాతవార్త):

అర్హులందరికి పోడు భూముల హక్కు పత్రాలు ఇవ్వాలని, పోడుసాగుదారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి డిమాండ్ చేశారు. మద్రిగూడెంలో ఆమె మాట్లాడుతూ పోడుభూముల కోసం దరఖాస్తు చేసుకొన్న సాగుదారులకు హక్కుపత్రాలు ఇవ్వాలన్నారు. పోడు భూముల సర్వే పారదర్శకంగా జరగలేదని ఆరోపించారు. పోడు సాగుదారులపై అక్రమంగా బనాయించిన కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి సత్యప్రసాద్, చీకటి శ్రీనివాసరావు, కూకలకుంట నాగబాబు, గుత్తి శ్రీనివాసరావు, గోపి, నాగేందర్, రాజశేఖర్, శ్రీను పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ శిక్షణకు విద్యార్థి ఎంపిక



దమ్మపేట, జూన్ 7 (ప్రభాతవార్త):

మండలంలోని పార్కెలగండి పాఠశాలకు చెందిన విద్యార్థి జాతీయ స్థాయి అథ్లెటిక్స్ శిక్షణకు ఎంపికయ్యాడు. ఫిబ్రవరి 10 నుండి 13వ తేదీ వరకూ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బీహార్ రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి చాంపియన్ షిప్‌లో పార్కెలగండి ప్రభుత్వ గిరిజన పాఠశాలకు చెందిన వెలకం సంతోష్ ప్రతిభ కనబర్చి భోపాల్‌లో ఈనెల 20వ తేదీ నుండి జూలై 5వరకూ జరిగే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ శిక్షణ శిబిరానికి ఎంపికయ్యాడు. విద్యార్థి శిక్షణ శిబిరానికి వెళ్ళేందుకు ఐటిడిఎ పిఓ గౌతమ్‌ను కలవగా విద్యార్థులకు అయ్యే ఖర్చులు మొత్తం ఇస్తామని పిఓ తెలిపారు. పిఓను కలిసిన వారిలో డిప్యూటీ డైరెక్టర్ డేవిడ్‌రాజు, ఎటిడిఓ చంద్రమోహన్, పి నర్సింహారావు, హెచ్‌ఎం బి ధర్మ, బొల్లి గోపాలరావు, బాబూరావు, పిఇటి కృష్ణ, పెంటయ్య పాల్గొన్నారు.

## అట్టహాసంగా సాగునీటి దినోత్సవం



దమ్మపేట, జూన్ 7 (ప్రభాతవార్త):

దమ్మపేటలో బుధవారంనిర్వహించిన సాగునీటి దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. మార్కెట్‌యార్డులో శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం మెచ్చా మాట్లాడుతూ మిషన్ కాకతీయ ద్వారా చెరువులలో మట్టి పూడికలు తీయించి ఎన్నో చెరువులలో భూగర్భజలాలు గణనీయంగా మార్పులు చోటు చేసుకున్నాయని అన్నారు. అదే విదంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా వందల ఎకరాలకు రైతులకు నీరు అందించే విదంగా ప్రభుత్వం పనులు చేపిస్తుందని త్వరలోనే రైతులకు పంటలకు నీరందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం నీటి పారుదల శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టు పనులను రైతులు చూసే విధంగా స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, రావు జోగేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 25న జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలి



**కారేపల్లి, ప్రబాతవార్త, జూన్ 7**

ఈనెల 25న ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలని రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాం గ్రెస్ వైపే మొగ్గ చూపుతుందని సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ అన్నారు, కారేపల్లిలో బుధవారం తలారి చంద్రప్రకాష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో చంద్రప్రకాష్ మాట్లాడుతూ సిఎల్పి నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగుస్తున్న క్రమంలో ఈనెల 25న ఖమ్మంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీతో పాటు పలువురు జాతీయ నాయకులు హాజరువుతున్నారని చెప్పారు. సింగరేణి మండలం నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు హాజరయ్యేలా విస్తృత ప్రచారం చేయాలని కోరారు. తెలంగాణ రా ష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు తీవ్ర వ్యతిరేక వస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలనలోనే ఎంతో అబివృద్ది జరిగిందని నేడు అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అన్నారు ఒకవైపు కేంద్రం సిలిండర్ ధరలు పెంచి మధ్యతరగతి కుటుంబాలకు పెనుభారం మోపగా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టి సెల అధ్యక్షులు వాంకుడోతు గోపాల , ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదర వీరప్రతాప టోనీ, సొసైటీ డైరక్టర్ బానోతు హీరాలాల , వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దారావత్ వినోద్‌నాయక్, మండల కో ఆర్డినేటర్ షేక్ అక్తర , యువజన కాంగ్రెస్‌మండల అద్యక్షులు గుగులోతు హర్షానాయక్,గుగులోతు రాజేష్, సీనియర్ నాయకులు సురేందర్ మణియార్, తాజుద్దీన్, ఒంప్రకాష్ బూబ , చట్టు వీరభద్రం, జాని, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కెసిఆర్: ఎంపి నామా



**వైరా,జూన్07,ప్రభాతవార్త:**

వైరా నియోజకవర్గ కేంద్రంలో రిజర్వాయర్ వదనద తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సాగునీటి పారుదల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా పట్టణంలో ఎమ్మెల్యే రాములునాయక్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ర్యాలీ కోలాట దళాలు గిరిజన సంప్రదాయాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ డప్పు వాయిస్తూ డాన్స్ చేశారు. వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపి నామా నాగేశ్వరరావు హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దశాబ్దాల కాలం పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ రాష్ట్రం వెనుకబడిందని, తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు లేక రైతాంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి పెట్టారని అనానవరు. రాష్ట్రంలో తీవ్రంగా ఎదుర్కొంటున్న రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వలన లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చాయని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న ఆనాటి పాలకుల వలన తెలంగాణ రాష్ట్రం వెనుకబడిందని, ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, ప్రాజెక్టులు నిర్మాణం వలన దేశంలోనే ఎక్కడా లేనివిధంగా వరి పంట సాగు చేశారన్నారు. వరిసాగులో గుజరాత్‌ను మించి వరి పంట సాగు చేశారని, భూగర్భ జలాలను పెంచేందుకు రాష్ట్రంలో 40వేల చెరువులను పూడిక తీయించారు. రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను రాబోయే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, నీటిపారుదలశాఖ అధికారులు పాల్గొన్నారు.

## వినాయక మందిరంలో పూజలు

**వైరా,జూన్07,ప్రభాతవార్త:**



వైరా వరసిద్ధివినాయక మందిరంలో సంకటహర చతుర్థశి సందర్భంగా మందిరంలో పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో సుగ్గల విజయ్‌మాధవి దంపతులు మందిరంలో ప్రసాదాలు అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య్కమంలో మందిర కమిటీ అధ్యక్షులు పుప్పాల అనంతరామయ్య, సెక్రటరీ రంగా సత్యనారాయణ, కోశాధికారి మాదినేని లక్ష్మణరావు, కమిటీ సభ్యురాలు రంగా వాసవి తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ

**వైరా,జూన్07,ప్రభాతవార్త:**



లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో లయన్ షేక్ పాషా మాస్టారు పుట్టినరోజు పురస్కరించుకొని వైరా ఆర్‌టిసి బస్టాండ్ నందు రోహిణికారెనత సందర్భంగా ప్రజలకు ఉచితంగా మీల్స్ ఆన్ వీల్స్‌లో భాగంగా బుధవారం సుమారు 200 మందికి మజ్జిగ ప్యాకెట్లు అందించారు. అనంతరం ధాత పాషా, నూకల శ్రీనివాసరావు మాట్లాడుతూ 97 రోజులుగా మీల్స్ ఆన్ వీల్స్ నిర్వహిస్తున్న లయన్స్ సభ్యులను ఆయన అభినందించారు. ఇది మంచి కార్యక్రమం అని వారు తెలిపారు. పేద ప్రజలకు అండగా ఉండటంతో పాటుగా మంచి సేవా కార్యక్రమం ఉచిత అల్పాహారం కార్యక్రమం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, సింగు నాగేశ్వరరావు, కురిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా చెరువుల పండుగను విజయవంతం చేయండి

**కామేపల్లి, జూన్ 7 ప్రభాతవార్త :**

కామేపల్లి మండల వ్యాప్తంగా గురువారం సాయంత్రం 5గంటల నుండి



ఊరురా చెరువుల పండుగను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి,తహాశీల్దార్ కోట రవికుమార్, ఎంపీవో జీవీఎస్, ఐబి డిఈ బి.శంకర్‌లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టాత్మకంగా చెరువుల పండుగను నిర్వహించనున్నట్లు తెలిపారు.అందులో భాగంగా కామేపల్లి చెరువును సందర్శించి పండుగ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించారు.రైతులు, మత్స్యకార్మికులు, సాగునీటి సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.తొలుత ఊరూరా చెరువుల పండుగ విజయవంతంపై కామేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయిలో ప్రత్యేక సమావేశం పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఇరిగేషన్ అధికారులతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజ్మీర అర్జున్, పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్, ఐబీ ఏఈలు ధారావత్ రమేష్, దారావత్ వినోద్, రైతులు అజ్మీరా రాజు పాల్గొన్నారు.




## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ



**కారేపల్లి, ప్రబాతవార్త, జూన్ 7**

ప్రతి ఒక్కరు ఎయిడ్స్ మహమ్మారిపై అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి మండల జడ్పిటిసి వాంకుడోతు జగన్‌నాయక్ అన్నారు సింగరేణి మండలం బాగ్యనగర్ తండాలో బుధవారం సంపూర్ణ సురక్షా హెచ్ఐవి ఎయిడ్స్‌పై ర్యాలీ నిర్వహించారు. అనంతరం చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదస్సులో జడ్పిటిసి, సర్పంచ ఇస్లావత్ సుజాత, మండల బిఆర్ఎస్ ప్రదానకార్యదర్శి ఇస్లావత బన్సీలాల్‌లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన కల్గించేందుకు సంస్త చేస్తున్న కృషిని కొనియాడారు వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరు టోపితో పాటు తెల్లని కాటన్ దుస్తులు, గొడుగును వాడాలన్నారు. హెచ్ఐవి లేని గ్రామంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా అవగాహన కల్గి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో శివయ్య, ఆదెర్ల శంకర్‌రావు, మధుబాబు, సరిత, హైమావతి, పద్మ,కౌపల్య, సుజాత, సరోజ, చిట్టెమ్మ, గమ్మి తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతును ఆశీర్వదించిన సిపిఎం నాయకులు



**వైరారూరల్,జూన్07,ప్రభాతవార్త:**

మండలం అష్ణగుర్తి గ్రామంలో చిత్తారు లక్ష్మణ, లక్ష్మీ జేష్ఠ కుమారుడు అయిన రాధాకృష్ణ, మౌనికలను సిపిఎం నాయకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భూక్యా వీరభద్రం, తోట నాగేశ్వరరావు, బాజోజు రమణ, తూము సుధాకర్, కిలారు శ్రీనివాసరావు, నల్లమోతు వెంకటనారాయణ, సొసైటీ వైస్ చైర్మన్ కొణిదన కోటేశ్వరరావు, గంటమ్మ, పుష్పరాజ్యం, చిత్తారు నాగరాజు, అమరనేని వెంకటేశ్వరరావు, రేమళ్ళ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల్లో అన్నప్రసన్న వేడుకలు



**వైరారూరల్,జూన్07,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర దశాబినద ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కొండకొడిమ గ్రామ అంగన్‌వాడీ టీచర్ సిహెచ్.సునీత ఆధ్వర్యంలో స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు చేతుల మీదుగా చిన్నారులకు అన్నప్రసన్న వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గల చిన్నారులందరిని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షేక్ బీజాన్‌బి, వార్డు మెంబర్లు, ఆశా కార్యకర్తలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# మిషన్ కాకతీయ వల్ల భూగర్భ జలాలు పెరిగాయి

## నేడు జిల్లాలో 334 చెరువుల వద్ద పండుగ జరుపుకోవాలి :సీఈ

సత్తుపల్లి, జూన్ 7, (ప్రభాతవార్త):

రాష్ట్రంలో కాకతీయుల కాలం నాటి పురాతన చెరువులను అభివృద్ధి చేసి రైతులకు సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ బృహత్తర ప్రణాళిక వల్ల భవిష్యత్ తరాల వారికి ఈ చెరువులు ఎంతో దోహదపడతాయని ఖమ్మం నీటి పారుదలశాఖ చీఫ్ ఇంజనీర్ గుగులోతు శంకర్ నాయక్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఖమ్మం జిల్లాలో తమ శాఖ ఆధ్వర్యంలో నేడు 334 చెరువుల వద్ద రైతులు మరియు అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పండుగ వాతావరణంలో జరుపుకోవాని ఆయన పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ రైతు పక్షపాతిగా గొప్ప మానవతా



దృక్పధంతో ముందుకు వచ్చి మిషన్ కాకతీయ పథకం పేరుతో చెరువులను పునరుద్దరించడం వల్ల నేడు భూ గర్భ జలాలు పెరిగాయని, తద్వారా రైతులు వివిధ పంటలు పండించు కుంటున్నారని ఆయన అన్నారు. 2014 కన్నా ముందు చెరువుల స్థితి గతులు ఎ లా ఉన్నా యో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ తొమ్మిదేళ్ల కాలంలో చెరువుల వత్యాసాలు ఎలా ఉన్నాయో ప్రజలు గమనించాలని అన్నారు. పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా మీడియం, మైనర్, మేజర్ అన్నింటిని ఒకే గొడుగు కిందకు ప్రభుత్వం తీసుకొచ్చిందని, వీటన్నింటినీ సీఈ కంట్రోల్ కింద ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి పెట్టిందని ఆయన అన్నారు. చీఫ్ ఇంజనీర్ రూ 50 లక్షల పని అనుమతికి మరియు ఏదాదికి ఈయన రూ. 5 కోట్ల విలువైన పనులు మంజూరు చేయవచ్చని అదే ఎస్ఇ ఏడాదికి రూ. 2 కోట్ల విలువైన పనులకు అనుమతులు ఇవ్వవచ్చని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూ. 50 లక్షల విలువైన పనులకు అనుమతులు ఇవ్వవచ్చని, డిప్యూటి ఎ గ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి వారు రూ. 25 లక్షల విలువైన పను లకు అనుమతులిచ్చేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, సీఇ శంకర్ నాయక్ అన్నారు. 8న చెరువుగట్ల మీద జరుపుకునే పండుగ వాతావరణం గురించి బుధవారం 5 నియోజక వర్గ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# మిషన్ కాకతీయతో చెరువులకు కళకళ

## - ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

కల్లూరు, జూన్ 07 (ప్రభాతవార్త

మిషన్ కాకతీయతో చెరువులకు జలకళ సంతరించుకుందని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కల్లూరు ఎన్ఎస్పి ఆవరణలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ మిషన్ కాకతీయ వలన చెరువులు, కుంటలలో నీటి నిల్వలతో భూగర్భ జలాలు పెరిగాయని అన్నారు. 2014 నుంచి నేటి వరకు ఆ శాఖ పరిధిలో నిర్వహించిన అభివృద్ధి పనులను సాగునీటి సరఫరా గురించి వివరిస్తూ పంటలు సాగు మూడు రెట్లు పెరిగిందని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో నీటి పారుదల శాఖ కార్యాలయం సత్తుపల్లి నుంచి కల్లూరుకు ఎస్ఈ కార్యాలయం మార్చటం జరిగిందని, నియోజకవర్గంలో భూగర్భ జలాలను పరిరక్షించేందుకు చెరువులు, కుంటలు నింపటమే గాక సాగర్ జలాలను అందుబాటులోకి రాని



ప్రదేశాలలో చెక్ డ్యాంలు నిర్మించి రైతులకు సాగునీరు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం నాడు నేడు సాధించిన ప్రగతిని వివరించారు. కేసీఆర్ సారథ్యంలో భూగర్భ జలాలను అనుసంధానం చేస్తున్నట్లు పాలేరు రిజర్వాయర్ లోకి త్వరలో గోదావరి జలాలను రప్పిస్తున్నట్లు ఆ నీటి ద్వారా సాగునీటి కొరత లేకుండా చేస్తున్నామని పేర్కొన్నారు. యుద్ద ప్రాతిపదికన కాలువల నిర్మాణం కొనసాగుతుందని, సీతారామ ప్రాజెక్టు పూర్తయితే పంటల దిగుబడి మరింత పెరగనున్నట్లు తెలిపారు. ప్రకృతిని తట్టుకునేందుకు ఈ ఏడాది నుంచి ఒక నెల ముందు పంటలు సాగు చేస్తున్నామని రైతులకు అవగాహన కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి అధికారులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను ఘనంగా సత్కరించారు. పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయం పరిధిలో చేసిన అభివృద్ధిని జరుగుతున్న అభివృద్ధిని వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పర్యవేక్షక ఇంజనీర్ ఎం. ఆనంద్‌కుమార్, ఈఈ లక్ష్మీనారాయణ, సత్తుపల్లి శ్రీనివాసరెడ్డి, డిఈలు వెంకటేశ్వరరావు, రాజా రత్నాకర్, జెఈలు సాయిరాం, శ్రీనివాసరెడ్డి, సాంకేతిక అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, ప్రజాప్రతినిధులు, వలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కుల వృత్తులు, చేతి వృత్తులదారుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

కల్లూరు, జూన్ 07 (ప్రభాతవార్త

వెనుకబడిన వర్గాలలోని కుల వృత్తులు, చేతి వృత్తుదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయానికి గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపిడిఒ బి. రవికుమార్ తెలిపారు. 20వ తేదీ వరకు వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఒక్కో కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని 2023 జూన్ 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు మాత్రమే అర్హులని, సహాయంగా గరిష్ఠంగా 15 లక్షలు మాత్రమే ఉండాలని, గడిచిన ఐదు సంవత్సరాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్ధి పొందిన వారు అనర్హులని ఎంపిడిఒ పేర్కొన్నారు. అర్హులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.



# దీక్ష దివాస్‌ను విజయవంతం చేయండి

తల్లాడ, జూన్ 07, (ప్రభాతవార్త

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, తెలంగాణ వ్యాప్తంగా ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ఈ నెల 12వ తేదీన జిల్లా కేంద్రంలో జరుగు దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె. లాల్‌మియా కోరారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం మండల కేంద్రమైన తల్లాడలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిటి వనజకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని ప్రభుత్వానికి ఉత్సవాలు నిర్వహించే నైతిక హక్కు లేదన్నారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో ఐదు లక్షల కోట్లు అప్పులు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత కష్టాలు, కన్నీళ్ళు ప్రజలకు




మిగిలాయని, రాజభోగాలు కేసీఆర్ కుటుంబానికి మిగిలాయన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని అన్ని వర్గాల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా ఏనుకూరు, తల్లాడ సంయుక్త మండల కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు పఠాన్ నాగుల్‌మీరా, గురవయ్య, రావేలు, నతానియేలు, జాన్‌మియా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఓసీ ఉద్యోగులకు వాటర్ బాటిల్స్ వితరణ



సత్తుపల్లి, జూన్ 7, (ప్రభాతవార్త):

వేసవికాలం దృష్ట్యా కిష్టారం ఓపెన్ కాస్టు ఉద్యోగులకు బుధవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ ఆదేశాల మేరకు కిష్టారం పీవో ఎంవి. నర్సింహారావు వాటర్ బాటిల్స్‌ను అందజేయడం జరిగింది. 2020 నుంచి ప్రతి వేసవి కాలం సీజన్‌లో కిష్టారం ఓసీలో పనిచేసే ఉద్యోగులకు 2 లీటర్ల కూలింగ్ వాటర్ బాటిల్స్‌ను అందజేయడం జరుగుతుందని, దీనిలో భాగంగానే ఈ ఏదాది కూడా ఉద్యోగులకు వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ గోపి కిషోర్, టిబిజికెస్ ఫిట్ సె క్రటరీ గద్దె మురళీ, సంక్షేమ అధికారి విజయ్ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## బలిదానాలను అపహాస్యం చేస్తున్న ప్రభుత్వం




పెనుబల్లి, జూన్ 07, (ప్రభాతవార్త

నీళ్ళు, నిధులు, నియామకాలనే ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షలు నెరవేరలేదని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ఏ. వెంకన్న, పార్టీ మండల కార్యదర్శి బీరెల్లి లాజర్ ఆరోపించారు. తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రమైన పెనుబల్లి, వి.యం. బంజర్ రింగ్ సెంటర్ నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించా, ప్రజా ఆంక్షాల దీక్షా దివాస్ కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్, ఎంపిడిఓలకు వినతిపత్రం అందజేసిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎన్నో ఆశలతో ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలను కేసీఆర్ ప్రభుత్వం అపహాస్యం చేస్తుందన్నారు. లక్షల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకుండా పదవీ విరమణ వయసు పెంచి నిరుద్యోగులను వంచిందన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల క్రమబద్ధీకరణ, రైతుల ఋణమాఫీ, పోడు భూముల పట్టాలు, డబుల్ బెడ్రూం వంటి హామీలు నీటిమూటలుగానే మిగిలాయని విమర్శించారు. వందల కోట్లు ఖర్చు పెట్టి, తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు జరిపే హక్కు ఈ ప్రభుత్వానికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో వసంత వెంకటి, వెంకట నరసయ్య, వల్లెబోయిన వెంకటేశ్వరరావు, కట్ల ప్రసాద్, యాట మాధవరావు, కొండా కాంతారావు, కోనేటి నాగేశ్వరరావు, కన్నెపోగు నాగయ్య, పొదియా తదితరులు పాల్గొన్నారు.

## మట్టా దయానంద్ పరామర్శ

పెనుబల్లి రూరల్, జూన్ 7, (ప్రభాతవార్త):



ఎర్ర బంజర గ్రామంలో ఉమ్మి వెంకటమ్మ ఇటీవల మృతి చెందగా, ఆమె దశ దిన కార్యక్రమాన్నిబుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. డాక్టర్ మట్టా వెంట మాజీ ఆత్మ చైర్మన్ నున్నా రామకృష్ణ, గాదె చెన్నకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలలో మళ్ళీ కేసిఆర్‌ను ఆశీర్వదించండి

-సాగునీటి రంగంలో అద్భుత ప్రగతి -ఎంపి నామా -రైతుల సంక్షేమం, అభివృద్దే కేసిఆర్ ధ్యేయం- ఎమ్మెల్సీ తాతా

**-ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి**

*నేలకొండపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:*

రాభోయే ఎన్నికలలో మళ్ళీ కేసిఆర్‌ను ప్రజలు, రైతులు ఆశీర్వదించాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. సాగునీటి రంగంను ముఖ్యమంత్రి కేసిఆర్ అభివృద్ధి పర్చి పాలేరు నియోజకవర్గంను సస్యశ్యామలం చేసారని ఆయన చెప్పారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం నేలకొండపల్లి వ్యవసాయ



మార్కెట్ యార్డు నందు నీటిపారుదల, ఆయకట్లు అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో సాగునీటి దినోత్సవం సంబరాలు ఘనంగా నిర్వహించారు. సభా ప్రారంభానికి ముందు తొలుత ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ జ్యోతిని ప్రజ్వలన చేసారు. ఆతర్వాత సాగునీటి రంగం అభివృద్ధికి సంభందించిన పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ సాగునీటి పారుదల రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.65వేల కోట్లు రైతుబంధు పధకం క్రింద రైతాంగానికి ఇచ్చిందని ఆయన చెప్పారు. సాగులోకి రావలసిన భూమి పాలేరు నియోజకవర్గంలో ఇంకేత ఉన్నదో సర్వే చేయిస్తామని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు



చెప్పాల్సిన బాధ్యత తమ పైన ఉందన్నారు. సమస్యల ఏమైనా ఉంటే అడగటంలో తప్పు లేదని, కానీ సమస్యను వక్రీకరించవద్దని ఆయన చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ లోక్‌సభాపక్ష నాయకుడు, ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో సాగునీటి రంగంలో అద్భుత ప్రగతిని సాధించి, దేశానికే దిక్సూచిగా మారిందని ఆయన చెప్పారు. సాగు, తాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రధమ ప్రాధాన్యత ఇచ్చి పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి కేసిఆర్ నిధులు కేటాయించారని ఆయన చెప్పారు. కేసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో కాళేశ్వరంలాంటి ప్రాజెక్టులు, 47వేలకు పైగా చెరువులు, 12వందలకు పైగాచెక్‌డ్యామ్‌లు ఏర్పాటు చేయించారని ఆయన చెప్పారు. మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, మళ్ళీ కేసిఆరే ముఖ్యమంత్రి అని ఆయన చెప్పారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని ఆయన చెప్పారు. తొమ్మిదేళ్ళ పాటు రాష్ట్రంలో ఏవిధంగా అభివృద్ధి జరిగిందో చెప్పి చూపే దమ్ము కేసిఆర్ ప్రభుత్వానికి ఉందని ఆయన చెప్పారు. రైతాంగం సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం పని చేస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతుబందు జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, స్దానిక ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, మండల



బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, ఎన్ఎస్‌పి ఈఈ వెంకటేశ్వరరావు, డిఈ మన్మధరావు, ఏఇ నరేష్, వివిద మండలాల ప్రజాప్రతినిధులు ఇంటూరి శేఖర్, వరప్రసాదు, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, ఎండి వాజిద్, కొండా కనకప్రసాదు, నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, చాగంటి మధుసూదనరావు, కోదాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను కాంగ్రేస్ శ్రేణులు చైతన్యపర్చాలి

*నేలకొండపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై కాంగ్రేస్ శ్రేణులు ప్రజలను చైతన్య పర్చాలని నేలకొండపల్లి సర్పంచ్ రాయపూడి నవీన్, కాంగ్రేస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి లోని మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రేస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సర్పంచ్ రాయపూడి నవీన్, బొడ్డు బొందయ్య మాట్లాడుతూ సిఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్ మార్చ్ పాయాత్ర ఈ నెల 25వ తేదీన ఖమ్మం నగరంలో ముగింపు సభ జరుగుతుందని వారు చెప్పారు. ఈ ముగింపు బహిరంగసభకు ఏఐసిసి నాయకులు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ విచ్చేయనున్నారని వారు



చెప్పారు. ఈ సభకు నేలకొండపల్లి మండలం నుంచి 15వేల మంది కార్యకర్తలను తరలించి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ ఎస్సీసెల్ జిల్లా కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ, స్దానిక గ్రామ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, మండల కాంగ్రేస్ నాయకులు వడ్డే జగన్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, ఎస్‌కే.ఖాజా, జిల్లపల్లి నాగేశ్వరరావు, ఉపేందర్, అజయ్, సైదులు, మామిడి కృష్ణ, గరిడేపల్లి రామారావు, యాకూబ్, అంజిబాబు, బండి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం జలాలకు ఘనగా లక్ష హారతులు

*పెన్‌పహాడ్, జూన్ 7, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ద ఉత్సవాల్లో బాగంగా సాగునీటి దినోత్సవం పురస్కరించుకొని అపర బగీరదుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు అభివృద్ధి ప్రధాత రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సూచనల అనుసారం కాళేశ్వరం ప్రాజెక్టు నుండి గోదావరి జలాలను 350 కిలోమీటర్ల దూరంలో ఉన్న మండలంలోని వివిధ గ్రామాల్లో నేర్రెలు బారిన చివరి భూములకు ఎస్ఆర్ఎస్పీ కాల్వల ద్వారా నీటిని అందించినందుకు గాను ప్రభుత్వం చేపట్టిన లక్ష జన హారతిలో బాగంగా మండలలోని కాల్వల పొడవున మహిళలు, రైతులు అధిక సఖ్యలో కదిలి వచ్చి మానవ హారంగా ఏర్పడి సంతోషం వ్యక్తం చేశారు. కాల్వలో ప్రవహిస్తున్న సాగునీటికి పురోహితులు వేద మంత్రాల నడుమ లక్ష హారతులు పట్టి పూలు జల్లి ప్రభుత్వానికి జేజేలు పలికారు. ఈ కార్యక్రమాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్‌రావు పర్యావేక్షించి తాను కూడా పూజలు నిర్వహించి పూలు జల్లారు. హాజరైన జనానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య, దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, అధికారులు ఇరిగేషన్ ఈఈ దరావత్ బద్రు నాయక్, తాసిల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఏఓ క్రిష్ణ సందీప్, ఎంఈఓ రవి, ఎంపీఓ నరేష్, ఏపీఓ రవి, సర్పంచులు నాగమ్మ పాల్గొన్నారు.




## దివ్యాంగురాలు గాయత్రికి న్యాయం చేయాలి



*నేలకొండపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:*

మంగాపురంతండాకు చెందిన దివ్యాంగురాలు గాయత్రికి న్యాయం చెయ్యాలని కోరుతూ తెలంగాణ దివ్యాంగుల సమితి ఆధ్వర్యంలో దివ్యాంగులు బుధవారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. దివ్యాంగురాలు గాయత్రిని భర్త, అత్త ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం భాదితురాలు గాయత్రికి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగురాలైన భాదితురాలు గాయత్రి, తెలంగాణ దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పసుపులేటి వెంకటచలమయ్య, పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

## కలక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:*

సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 12వ తేదీన ఖమ్మం కలక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి నందు సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా ఆకాంక్షల దీక్ష దివస్ అనే అంశం పై పార్టీ మండల ముఖ్య కార్యకర్తల జనరల్‌బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా నేలకొండపల్లి, ముదిగొండ మండల కమిటి కార్యదర్శి చిర్రా బిక్షం, ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, నాయకులు దామాల రామదాసు, రాయబారపు యోహాన్, అనిత, సుజాత, కౌసల్య, బాబూరావు, కిరణ్, నారాయణ, శశి పాల్గొన్నారు.

## ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను జయప్రదం చేయాలి

*నేరేడుచర్లటౌన్ జూన్ 7 ప్రభాతవార్త*

సూర్యపేట జిల్లాలో ఈనెల 8,9,10 తేదీలలో నిర్వహించే ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను జయ ప్రదం చేయాలని జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పేరబోయిన వీరయ్య కోరారు. బుధవారం ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ పోస్టర్‌ను మండల అధ్యక్షుడు టి.శ్రీకాంత్‌తో కలిసి ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతి జిల్లాలో నాలుగున్నర కోట్ల ఉచిత చేప పిల్లలను విడుదల చేస్తుం దని తెలిపారు. సూర్యపేట జిల్లాలో చేపల ఉత్పత్తి గతంలో కన్న 60శాతం పెరిగిందని, మత్స్యకార్మికుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి వాహనాలను అందించడంతోపాటు దళారీ వ్యవస్థ దూరం చేసేందుకు ఉచిత చేప పిల్లల కార్య క్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. చేపలు ఆరోగ్యకరమైన ఆహారం అని,మాంసం కృత్తులనుండి దూరమై సంపూర్ణ ఆరోగ్యం కోసం చేపలు విరివిగా తినాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పంగా బుచ్చిబాబు, మహాసభ నాయకులు పంగ శ్రీను, అలివేలు, తిక్కల రామారావు, లింగాల ఉప్పలయ్య, పర్వత వెంకటేశ్వర్లు, చంద్రయ్య, పోలబోయిన సాంబయ్య, పోలబోయిన గోపి, లింగాల శ్రవణ్, లింగాల సాయి పాల్గొన్నారు.

## మద్దతు ధర పెంపు నిర్ణయం పట్ల హర్షం

*చిట్యాల, జూన్ 7 ప్రభాతవార్త*

ఖరీఫ్ సీజన్‌లో పండిన పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరను పెంచడంపై బిజెపి సీనియర్ నాయకుడు చికిలంమెట్ల అశోక్ హర్షం వ్యక్తం చేశారు. పెసర్లపై 10 శాతం ,వరి పంటకు కనీస మద్దతు ధరను 7
















# సీతారామ ప్రాజెక్టుతో మూడు జిల్లాలు సస్యశ్యామలం

**అశ్వాపురం, జూన్07, ప్రభాతవార్త.**
సీతారామ ప్రాజెక్టుతో భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలతోపాటు మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామలం అవుతుందని ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో బీజీకొత్తూరు సమీపంలోని సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్ వద్ద ఏర్పాటుచేసిన సాగునీటి దినోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేగాకు ఇరిగేషన్ శాఖాధికారులు ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్‌శాఖ సాధించిన విజయాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం రేగా మాట్లాడుతూ గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుంటూ కేసీఆర్ చేపట్టిన సీతారామ, సీతమ్మసాగర్ ప్రాజెక్టులు జిల్లాకు తలమానికంగా నిలిచాయన్నారు. 13,057,98కోట్ల రూపాయలతో చేపడుతున్న సీతారామ ప్రాజెక్టు నిర్మాణంతో ఉమ్మడిఖమ్మం జిల్లాతోపాటు మహబూబాబాద్ జిల్లాలో 6.74ఎకరాలకు సాగునీరందించన్నుట్లు తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి సాగునీరందిస్తున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో





భూగర్భజలాలు విపరీతంగా పెరిగాయన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో ఇరిగేషన్ అధికారులు అధునాతన పద్దతులను అవలంభిస్తూ దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచా రన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఆరంభంనుండి విశేష సేవలందిస్తున్న డీఈ శ్రీనివాస్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార ్యక్రమంలో పిన పాక నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ సీఈ శ్రీనివాసరెడ్డి, డీఈలు రమేష్ బాబు, రాంబాబు, ఏఈలు రైతులు పాల్గొన్నారు.

# బీసీ కులాలకు రూ. లక్ష ఆర్థిక సహాయం

## ఈనెల 20 లోపు దరఖాస్తులు చేసుకోండి

## జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్

**ఖమ్మం, జూన్ 7, ప్రభాతవార్త:**
ఈనెల 20 లోపు బీసీలకు, చేతి వృత్తుల వారు ప్రభుత్వం అందించే ఆర్ధిక సహాయం కోసం దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి లక్ష రూపాయలు నిర్ణయించిందని ప్రజల ఆన్‌లైన్‌లో హెచ్. టిటిపిఎస్:// టిఎస్‌ఓబి



ఎంఎంఎస్‌బిసి. సిజిజి. జివోవి. ఇన్ నందు జూన్ 20 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 సంవత్సరాలు ఉండాలని, వార్షిక ఆధాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1 లక్షా 50 వేలు, పట్టణ ప్రాంతాల వారికి రూ 2 లక్షలు ఉండాలని తెలిపారు గత ఐదు సంవత్సరాలలో ప్రభుత్వం నుంచి ఆర్థిక లబ్దిపొందిన వారు దీనికి అనర్హులని తెలిపారు. దరఖాస్తు దారులు ఆన్‌లైన్‌లో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆహార భద్రత, కార్డు, ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫోటో, బ్యాంకు పాస్ పుస్తకం జత చేస్తూ ఈనెల 20 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# 11న కవి సమ్మేళనం

## దరఖాస్తులకు ఆహ్వానం

## జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్

**ఖమ్మం, జూన్ 7, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 11న (ఆదివారం) లకారం ట్యాంక్ బండ్ వద్ద కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, తెలంగాణ అస్థిత్వాన్ని కవితల రూపంలో వ్రాయాలని ఆయన అన్నారు. ఈనెల 11న జరిగే కవి సమ్మేళనంలో పాల్గొనే కవుల పద్యాలు, కవితలల ఉత్తమ ఐదింటిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఎంపికైన ఉత్తమ వచన, పద్య కవితలకు మొదటి బహుమతి రూ. 1,00,116 , రెండవ బహుమతిగా రూ. 75,116, మూడవ బహుమతి రూ. 60,116, నాల్గవ బహుమతి 50,116, ఐదవ బహుమతి రూ. 30,116, అందజేస్తారని తెలిపారు. జిల్లా కవి సమ్మేళనం నిర్వహణకు కేంద్రీయ సాహిత్య అకాడమి జనరల్ కౌన్సిల్ మెంబర్ బెల్లంకొండ ప్రసేన్, కో ఆర్డినేటర్‌గా ఎస్ఆర్. అండ్ బీజిఎన్ఆర్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రావులపాటి సీతా రామారావును కో ఆర్డినేటర్ లు గా నియ మిం చినట్లు కలెక్టర్ తెలిపారు. కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు ఈనెల 9వ తేదీ సాయంత్రం 5. గంటల లోగా ఐడిఓసీలోని జిల్లా పౌర సం బంధాల అధికారి సెల్. నెంబర్ 73967 64337 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# జిల్లాలో ఎంపీ నామా విస్తృత పర్యటన

## - పలు కుటుంబాలకు పరామర్శ





**కొత్తగూడెం టౌన్, జూన్ 7 - ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు బుధవారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు శుభకార్యాలకు హాజరయ్యారు. పట్టణంలోని 36వ వార్డులో పార్టీ నాయకులు బీమా శ్రీధర్ నూతన గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ నామా వారి ఇంటికి వెళ్లి శ్రీధర్ కుటుంబ సభ్యులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హేమచంద్రాపురంలో కూచిపూడి జగన్ ఇంటికి వెళ్లి కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడారు. తర్వాత కారుకొండ రామవరంలో ఎంపీటీసీ తరాల రాంమూర్తి, నిర్మల దంపతుల కుమార్తె అక్షిత - తేజ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పాల్వంచలో సీతారాంపట్నంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తాళ్లూరి చందర్‌రావు ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళుల ర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం రేగళ్లలో ఇటీవల మరణించిన సోమరాజు మనోహర్‌బాబు ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాల క్ష్మీ, సోనీ, వనమా రాఘవ, సురేష్‌గౌడ్, బిక్క సాని నాగేశ్వరరావు, కొట్టి వెంకటేశ్వర్లు, బీమా శ్రీధర్, గుగులోత్ కృష్ణ, దామోదర్, మసూద్, రావి రాంబాబు, రాజుగౌడ్, కనగాల సత్యనా రాయణ, రమణమూర్తి నాయుడు, నల్లమల సత్యనారాయణ, బండి అంజయ్య, వీరభద్రారెడ్డి ఉన్నారు.

